# నిఘా
కలం
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ బుధవారం 2 ఏప్రిల్ 2025
సంపుటి: 14, సంచిక: 360 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## పాస్టర్ మృతిలో తప్పుడు ప్రచారం

### పాస్టర్ ప్రవీణ్ మృతిపై వీడిన అనుమానాలు



రాజమండ్రి ఏప్రిల్ 1(నిఘా న్యూస్) పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తి అరెస్ట్ అయ్యాడు. రాజమండ్రిలోని లలితా నగర్ ప్రాంత వాసి దేవబత్తుల నాగమల్లేష్‌ని అరెస్ట్ చేసిన పోలీసులు ..మిగతా 2లో



## కేంద్రమంత్రికి బీజేపీ ఎంపీల ఫిర్యాదు

2



## హెచ్‌సీయూ భూముల్లో... మై హోమ్ భవనాలు

ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు

చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనేలా వ్యవహరిస్తున్న కిషన్ రెడ్డి, కేటీఆర్

హెచ్‌సీయూ భూములపై స్పందించిన టీపీసీసీ

2



## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్

ఆ భూములపై సుప్రీంకోర్టులో కేసులున్నాయి

చదును పేరుతో కోర్టు ధిక్కరణ

కేంద్రమంత్రి బండి సంజయ్

2

## బిల్లీరావు చేతిలోని భూములను...

# కొట్లాడి సాధించాం

### హెచ్‌సీయు భూములను ఒక్క అంగుళం కూడా తీసుకోవడం లేదు

2004 వరకు ఆ భూములు హెచ్ సీయూవే, 2004లో బదలాయింపు కింద హెచ్‌సీయూకి పక్కనే 397 ఎకరాల కేటాయింపు




వేల కోట్ల విలువైన భూములను ప్రజలకు దక్కేలా చేశాం. ప్రజల కలలను నిజం చేసేందుకు మేం పోరాటం చేస్తున్నాం

- 2014నుంచి ఆ భూములను బీఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదు
- ఆ భూమి తమదేనని బిల్లీరావు సుప్రీంలో రిట్ పిటిషన్ వేశారు
- కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాల తప్పుడు ప్రచారం
- ప్రభుత్వ పనికి అడ్డు తగిలితే ఉపేక్షించేది లేదు
- ప్రజలకు వాస్తవాలు తెలియాలనే తమ ఆలోచన
- విద్యార్థులు పార్టీల ప్రలోభాలకు లోను కావద్దు
- హెచ్‌సియూ భూ వివాదంపై సీఎం రేవంత్‌తో మంత్రుల సమీక్ష

హైదరాబాద్ ఏప్రిల్ 1(నిఘా న్యూస్): హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్దమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివాలయంలో విలేఢియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన మంత్రుల విలేఢియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కంచె గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెచ్ సీయూ ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. హెచ్ సీయూ భూములను గుంజుకుంటున్నారని సోషల్ విలేఢియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు వాస్తవాలు ..మిగతా 2లో



## ప్రజల కోసమే... నిరంతరం పరుగు

ఐదేళ్లలో ఇళ్లులేని అందరికీ ఇళ్లు

గతంలో బటన్ నొక్కిన దానికంటే పెన్షన్ డబ్బులే మిన్న

పదిలక్షల కోట్ల అప్పు వారసత్వంగా వచ్చి పడింది

పెన్షన్ల పంపిణీలో చంద్రబాబు

బాపట్ల ఏప్రిల్ 1(నిఘా న్యూస్) ప్రజలే ముందు ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం సిఎం చంద్రబాబు నాయుడు చేశారు. గతంలో బటన్ నొక్కామని చెప్పారు.. విరీ బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం. ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా. ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా. పెన్షన్లు ఇచ్చేటప్పుడు గౌరవంగా ఇవ్వాలి. ధనిక రాష్ట్రమైన ..మిగతా 2లో



2

## గుజరాత్‌లో 17 మంది మృతి

బాణాసంచా ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

## గూడ్స్ రైళ్ల ఢీ...

### ముగ్గురు లోకో పైలట్ల మృతి

రాంచీ ఏప్రిల్ 1(నిఘా న్యూస్): జార్కండ్‌లోని సాహిబ్‌గంజ్‌లో మంగళవారం ఘోర రైలు ప్రమాదం జరిగింది. రెండు గూడ్సు రైళ్లు ఢీకొన్న ఈ ఘటనలో లోకో పైలెట్లు ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో జరిగింది. ఫరక్కా నుంచి లాల్మాటియాకు వెళ్తున్న గూడ్స్ రైలు ..మిగతా 2లో



## 10 లక్షల మందితో కేసీఆర్ సభ

### ఏప్రిల్ 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభ

### వరంగల్ జిల్లా నేతలతో కేసీఆర్ సమీక్ష

హైదరాబాద్ ఏప్రిల్ 1 (నిఘా న్యూస్): ఏప్రిల్ 27న కనీవినీ ఎరుగని విధంగా రజతోత్సవ మహా సభను నిర్వహిస్తామని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ అన్నారు. మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య నాయకులకే బీఆర్ఎస్ బాస్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సభ నిర్వహణకు సంబంధించి వాళ్లతో మాట్లాడారు. 10 లక్షల మంది తరలిరానున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు కేసీఆర్. ఎండాకాలం కావడంతో ..మిగతా 2లో






## నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

### సాధారణ మెజార్టీతో గట్టెక్కే చాన్స్

### బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్

న్యూఢిల్లీ ఏప్రిల్ 1(నిఘా న్యూస్) దేశ వ్యాప్తంగా చర్చంతా వక్ఫ్ బిల్లుపై జరుగుతున్న వేళ బుధవారం పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. ఎన్‌డిఎకు ఉన్న బలం దృష్ట్యా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అంచనా వేస్తున్నారు. బిల్లు రానున్న క్రమంలో ఎన్‌డిఎ ఎంపిలంతా తప్పకుండా పార్లమెంట్‌కు హాజరు కావాలని ఆదేశాలు వెళ్లాయి. ఓ వర్గం ఈ బిల్లును వ్యతిరేకిస్తుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇది ఎవరికి వ్యతిరేకం కాదని, అందరికీ సమ న్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొస్తున్నామని చెబుతోంది. ఇప్పటికే గత ఏడాది ఈ బిల్లును లోక్‌సభ ముందుకు కేందప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై సమగ్రంగా చర్చ జరగాలని మిగతా రాజకీయ పార్టీలు కోరడంతో చివరకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును లోక్‌సభ నివేదించింది. జేపీసీ వివిధ పార్టీలతో చర్చల అనంతరం నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా ..మిగతా 2లో

## ప్రధాని మోడీతో

# చిలీ అధ్యక్షుడి భేటీ



న్యూఢిల్లీ ఏప్రిల్ 1(నిఘా న్యూస్): చిలీ అధ్యక్షుడు గాబ్రియేట్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత ప్రధాని మోడీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు.కాగా, భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్ ఢిల్లీలోని మహాత్మా గాంధీ రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిలీ మంత్రులు, పార్లమెంటు సభ్యుల బృందం ఢిల్లీలోని మహాత్మాగాంధీ గౌరవార్థం నిర్మించిన రాజ్‌ఘాట్ వద్ద చేరుకుని ఆయనకు నివాళులర్పించాము. భారతదేశం ఆయన వారసత్వాన్ని గుర్తు చేస్తుంది. ఈ సందర్భంగా మేము ఉమ్మడి ఆసక్తులను పంచుకోవడమే కాదు మా ప్రజల భవిష్యత్తు కోసం గొప్ప అవకాశాలనే కాదు, ప్రాథమిక విలువలను పంచుకున్నాము' అని ఫాంట్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డు

### కేవైసీ ప్రక్రియ ముగిశాక కొత్త కార్డులు జారీ

### మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

అమరావతి ఏప్రిల్ 1 (నిఘా న్యూస్) ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ..మిగతా 2లో




## సీజ్ ది షిప్ అన్న పవన్ కళ్యాణ్

### అయినా క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టలేదు

స్వయంగా మంత్రి పట్టుకున్న రేషన్ బియ్యం పైనా కేసులు పెట్టరా..!

ఎవరెన్ని కేసులు పెట్టినా జగన్ వెంటే నడుస్తామన్న పేర్ని నాని



మచిలీపట్నం ఏప్రిల్ 1(నిఘా న్యూస్): తమపై ఎన్ని కక్షపూరిత కేసులు పెట్టినా భయపడేది లేదని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. మంగళవారం మచిలీపట్నంలోని తన నివాసంలో ఆయన విలేఢియాతో మాట్లాడారు. గతంలో సివిల్ స్లపై శాఖలో ఎన్నడూ లేని విధంగా తమపై క్రిమినల్ కేసులు పెడుతున్నారంటూ వాపోయారు. అసలు చట్టం ప్రకారం ఎవరిపై పెట్టకూడని కేసులు తన కుటుంబంపై పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇలాంటి వేధింపులు తనకు కొత్తేం కాదని కేసులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ఎన్ని వేధింపులకు గురి చేసినా మాజీ సీఎం జగన్ ను వీడేది లేదని తేల్చి చెప్పారు. సివిల్ స్లపై శాఖ మంత్రి స్వయంగా వెళ్లి టన్నుల కొద్దీ రేషన్ బియ్యాన్ని పట్టుకుంటే వారిపై ఎందుకు క్రిమినల్ కేసులు పెట్టలేదని ఆయన ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లి ..మిగతా 2లో



## కేంద్రమంత్రికి బిజెపి ఎంపీల ఫిర్యాదు

**న్యూఢిల్లీ ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలిలో అనధికార అటవీ నిర్మూలనపై కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నేతృత్వంలో బిజెపి ఎంపీలు వినతి పత్రం సమర్పించారు. గోదావర్మన్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వ అనుమతి లేదా, పర్యావరణ ప్రభావ అంచనా లేకుండా చెట్లను తొలగించడం ద్వారా టిజిఐఐసి అటవీ సంరక్షణ చట్టాన్ని ఉల్లంఘించింది. ఈ అక్రమ అటవీ నిర్మూలనను ఆపడానికి, హైదరాబాద్ అటవీ వనరులను రక్షించడానికి మంత్రి జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంకార్యక్రమంలోఎంపీలు అరవింద్ ధర్మపురి, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, డి కె అరుణ, రఘునందన్ రావు మాధవనేని, గోడం నాగేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాస్టర్ మృతిలో తప్పుడు ప్రచారం

**మొదటి పేజీ తరువాయి...**

కోర్టులో ప్రవేశపెట్టారు. స్థానిక వీఆర్ఓ ఫిర్యాదు మేరకు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న మల్లేష్‌ని అరెస్ట్ చేసినట్లు రాజమండ్రి మూడవ పట్టణ పోలీసులు తెలిపారు. కోర్టులో ప్రవేశ పెట్టిన మల్లేష్ కు రిమాండ్ విధించడంతో రాజమండ్రి జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా.. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై స్పష్టత వచ్చింది. బెజవాడలో ఉన్న 3 గంటలు ఏం చేశారనే దానిపై మిస్టరీ వీడిరది. ఈ నెల 24న ప్రవీణ్ బెజవాడ మీదుగా రాజమండ్రి వెళ్తూ అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. దీంతో బెజవాడ నగరంలో ఉన్న 200 సీసీ టీవీ కెమెరాలను జల్లెడ పట్టిన పోలీసులు ప్రవీణ్.. విజయవాడ నగరంలో ఏం చేశాడనే విషయాన్ని గుర్తించి నివేదికను పోలీస్ కమిషనర్ (సీపీ)కి అందజేశారు పోలీసులు. విజయవాడ నగరంలో పాస్టర్ ప్రవీణ్ ఈ నెల 24న హైదరాబాద్ నుంచి రాజమండ్రి బయల్దేరుతూ గుంటుపల్లి నుంచి భవానీపురం వచ్చే మార్గంలో ఒకసారి బైకుపై నుంచి పడిపోయారు. ఈ సమయంలోనే ఆయన బుల్లెట్ హెడ్ ల్యాట్ కూడా ధ్వంసమైంది.. ఆ తర్వాత భవానీపురంలో పెట్రోల్ బంకులో పెట్రోలు కొట్టించుకుని నగరంలో దుర్గగుడి ఫ్లై ఓవర్ మీదుగా బెంజిసర్కిల్ ఫ్లై ఓవర్ పై ప్రయాణించి రామవరప్పాడు రింగు సెంటర్‌కు చేరుకున్నారు. రామవరప్పాడు రింగు సెంటర్‌కు చేరుకున్న తర్వాత అస్వస్థతకు గురైన పాస్టర్ ప్రవీణ్ అక్కడే ఉన్న గ్రీనరీ పార్క్ లో కూర్చున్నారు. 5.15 నుంచి 7.30 వరకు అక్కడే ఉన్న ఆయనను స్థానికంగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావు వెళ్లి మంచినీరు అందించారు. పక్కనే ఉన్న టీస్టాల్ కు వెళ్లిన పాస్టర్ ప్రవీణ్ టీ తాగారు. ఇక, పాస్టర్ టీ తాగటానికి ముందు మొహం కడుక్కున్నారని టీస్టాల్ కార్మికుడు నాగార్జున తెలిపారు. ఇదే సమయంలో ప్రవీణ్ బుల్లెట్ హెడ్‌ల్యాట్ ఊడిపోయి ఉండటంతో నాగార్జున తన హోటల్ లో ఉన్న తాడు తీసుకువచ్చి బిగించాడు. అయినప్పటికీ హెడ్ ల్యాట్ ఊడిపోవటంతో వైరు వంటి దానితో కట్టడానికి నాగార్జున హోటల్‌లోకి, ఎస్ ఐ సుబ్బారావు తన జీపు వద్దకు వెళ్లారు.. అయితే, తిరిగి వచ్చే సమయానికి పాస్టర్ ప్రవీణ్ అక్కడ నుంచి బుల్లెట్‌తో సహా వెళ్లిపోయారు. నీరసంగా ఉన్నారని కాసేపు రెస్ట్ తీసుకుని వెళ్లాలని సూచించినా కూడా ప్రవీణ్ వినకుండా వెళ్ళిపోయాని నాగార్జున తెలిపారు. సుమారు 35 నిమిషాలపాటు- పాస్టర్ ప్రవీణ్ రామవరప్పాడు రింగు సెంటరులో ఉన్నట్టు గుర్తించారు. మొత్తం సీసీ టీవీ ఫుటేజ్ ను పోలీసులు సేకరించారు.

## గుజరాత్‌లో 17 మంది మృతి

**అహ్మదాబాద్ ఏప్రిల్ 1(నిఘా న్యూస్)** గుజరాత్‌లోని బనస్‌కాంత జిల్లాలో విషాదకర సంఘటన చోటు- చేసుకుంది. ఈ జిల్లాలోని దీషా నగరంలోని టాపాసుల ఫ్యాకర్టీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ప్రమాద స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో 17 మందికి పైగా మృతి చెందాగా, మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఈ ప్రమాదంలో ఫ్యాకరీ నేలమట్టం అయింది. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ మిహిర్ పటేల్ మాట్లాడుతూ మంగళవారం ఉదయం అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందింది. వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. ఘటనలో 10 మంది అక్కడికక్కడే మృతి చెందగా ప్రమాదంలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నాం. ప్రమాదం కారణంగా ఫ్యాక్టరీ పూర్తిగా కుప్పకూలిపోయిందని అన్నారు. ప్రమాదం జరిగిన నేపథ్యంలో ఫ్యాక్టరీ ఓనర్ పరారీలో ఉన్నాడు. బనస్కాంతలోని దీసాలోని ధున్వా రోడ్డులోని బాణసంచా కర్మాగారంలో పేలుడు కారణంగా భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దీసాలోని ధున్వా రోడ్డులో దీపక్ ట్రేడర్స్ అనే బాణసంచా కర్మాగారం ఉంది. ఈరోజు బాణసంచా తయారు చేస్తుండగా, పేలుడు పదార్థం అకస్మాత్తుగా పేలి, మంటలు చెలరేగాయి. బాణాసంచా కర్మాగారం కావడంతో క్షణాల్లోనే దట్టంగా మంటలు వ్యాపించాయి. ఈ అగ్నిప్రమాదంలో 17 మంది కార్మికులు మరణించినట్లు- సమాచారం. ఆకస్మాత్తుగా చోటుచేసుకున్న ఈ ఘటనతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. ప్రాణ భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రమాద సమాచారాన్ని అందుకున్న అగ్నిమాపక శాఖ బృందం సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఘటనా స్థలంలో అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు.

## 10 లక్షల మందితో కేసీఆర్ సభ

**మొదటి పేజీ తరువాయి...**

రజతోత్సవ సభకు హాజరయ్యే వాళ్లకు చిన్నపాటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు అధినేత. అందుకోసం 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు, 10 లక్షల నీళ్ల బాటిళ్లందుబాటులో ఉంచాలని నాయకులతో కేసీఆర్ చెప్పారు. ఈ సమావేశంలో కేటీఆర్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు మధుసుదనా చారి, పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### 154 ఎకరాల్లో సభా ప్రాంగణం

తెలంగాణలోని అన్ని ప్రాంతాలను కలిపే జాతీయ రహదారి 563, 763కు జంక్షన్‌గా ఉండే, ఎల్కతుర్తిని సభా కేంద్రంగా ఎంచుకున్నారు బీఆర్ఎస్ అధినేత. కేసీఆర్, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు అక్కడ 1,213 ఎకరాలను చదును చేశారు. ఇందులో 154 ఎకరాల్లో రజతోత్సవ మహాసభ ప్రాంగణం ఉండనుంది. అంతేకాదు పార్కింగ్ కోసం ఏకంగా 1,059 ఎకరాలు కేటాయించనున్నారు. 50 వేల వాహనాలను నిలిపేందుకు వీలుగా పార్కింగ్ ఏర్పాట్లు చేయనున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రంలోని సెంటిమెంట్‌గా ఉంటున్న వరంగల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభను లక్షలాది మందితో వరంగల్‌లో ఏప్రిల్ 27న నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ ఈనెల 7న నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఎలుకతుర్తిలో సభా స్థలాన్ని పలువురు నాయకులు పరిశీలించారు. ఈ సభా వేదిక కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను కేసీఆర్ ఎండగట్టనున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి తరలిరానున్న బీఆర్ఎస్ శ్రేణుల్లో కొండంత ఆత్మవిశ్వాసం నింపనున్న గులాబీ బాస్.

# బిల్లీరావు చేతిలోని భూములను... కొట్లాడి సాధించాం

**మొదటి పేజీ తరువాయి...**



తెలియాలనే తమ ఆలోచన అని అన్నారు. 13 ,01,2004 వరకు ఆ భూములు హెచ్ సీయూవేనని చెప్పారు. ఆ తర్వాత 2004లో బదలాయింపు కింద హెచ్ సీయూకి పక్కనే 397 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు . ఆనాటి ప్రభుత్వానికి హెచ్ సీయూ 400 ఎకరాలు ఇచ్చిందన్నారు. బిల్లీరావు అనే వ్యక్తి చేతిలో ఇన్ని రోజులు ఆ భూమి ఉందన్నారు భట్టి. ఆ భూమి తమదేనని బిల్లీరావు సుప్రీంలో రిట్ పిటిషన్ వేశారని చెప్పారు. 2014నుంచి ఆ భూములను బీఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదని భట్టి ప్రశ్నించారు. వేల కోట్ల భూమిని 400 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగిస్తాం. ప్రభుత్వ భూమి ఇంచు కూడా వెళ్లకూడదని కేబినెట్ నిర్ణయించింది. ఈ భూములపై కాంగ్రెస్ సర్కార్ పోరాడిరది. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. దశాబ్ద కాలం పోరాడి ఆ భూములను కాపాడినం. వేల కోట్ల విలువైన భూములను ప్రజలకు దక్కేలా చేశాం. ప్రజల కలలను నిజం చేసేందుకు మేం పోరాటం చేస్తున్నాం. మా ఆలోచన అంతా సంపదను సృష్టించడంపైనే. రాజకీయ స్వార్థం కోసం కొన్ని పార్టీలు కుట్ర చేస్తున్నాయి అని భట్టి అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.హెచ్ సీయూ విద్యార్థులు ఆందోళన పడొద్దు.పార్టీల ప్రలోభాలకు లోనవద్దని సూచించారు. కంచె గచ్చి బౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. 400 ఎకరాలు20 ఏండ్లుగా న్యాయపోరాటంలో ఉందన్నారు. వర్సిటీ విద్యార్థులు, సిబ్బందికి తాము విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. హెచ్ సీయూ భూమిలో ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. వారం రోజుల క్రితమే హెచ్ సీయూ వీసీ,సబ్ రిజిస్ట్రార్ తో తాము సంప్రదింపులు జరిపామన్నారు. కొంత మంది వ్యక్తులు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలకు చేరవేస్తున్నారు. 2016లో సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిటీని వేశారు. గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్,బీజేపీ కుట్ర చేస్తున్నాయి. జీవ వైవిద్యానికి ఎలాంటి నష్టం కల్గించకుండా చూస్తాం. ప్రభుత్వ భూమిలో ఉన్న రాక్స్,లేక్ లను కాపాడుతాం. 2003లో ఆనాటి ప్రభుత్వం తప్పిదం చేసింది. 400 ఎకరాల ప్రభుత్వాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రైవేట్ వ్యక్తి చేతిలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది అని శ్రీధర్ బాబు అన్నారు. వారం రోజుల క్రితం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో ప్రభుత్వ పరంగా మేం సంప్రదింపులు చేశాం. వారికి స్పష్టంగా చెప్పాం. చాలా ఏళ్లుగా పెండిరగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని భావించాం. వర్సిటీ భూమి వర్సిటీకే ఉండాలని వారికి తెలియజేశాం. 1500 పైచిలుకు ఎకరాల భూమి వారికి న్యాయపరంగా ఇచ్చేందుకు సిఫార్సులు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు మీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో చర్చించాలని సూచించాం. చట్టపరమైన అన్ని హక్కులు కల్పిస్తామని వారికి స్పష్టంగా చెప్పాం అన్నారు. గత రెండు రోజుల నుంచి కొన్ని మీడియా సంస్థలు, కొన్ని పార్టీలకు సంబంధించిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈరోజు అక్కడ ఉన్న రాక్ ఫార్మేషన్స్, లేక్‌లు, ప్రసిద్ధి గాంచిన మష్రూమ్ రాక్స్, పికాక్ లేక్‌ను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. హెచ్‌సీయూ పరిసరాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడతాం. అవన్నీ ప్రభుత్వ భూముల్లో ఉన్నప్పటికీ వాటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నాం. హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళనకు గురికావొద్దు. పార్టీల ప్రలోభానికి లోనుకావొద్దని అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## హెచ్‌సీయూ భూముల్లో... మై హోమ్ భవనాలు

**హైదరాబాద్ ఏప్రిల్ 1(నిఘా న్యూస్)** హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూనివర్సిటీల భూములపై సర్వే వేయించి కాపాడాలని ముఖ్యమంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రామేశ్వర రావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిరదన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేకపోయారని తెలిపారు. హెచ్‌సీయూ అన్యాక్రాంత భూముల్లో మై హోం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహోం భవనాలు కట్టారని, అప్పుడు బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు. 534 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్నందుకు గోపనపల్లిలో 397 ఎకరాల భూమిని యూనివర్సిటీకి కేటాయించారని తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి కేటీఆర్ రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల భూములను కొల్లగొట్టింది బీఆర్ఎస్ నాయకులే అంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ క్యాబినెట్ విస్తరణపై అభిప్రాయాలు చెప్పామన్నారు. అధిష్ఠానం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. తాముఇప్పటి వరకు ఎలాంటి తేదీలు చెప్పలేదని తెలిపారు. సాయంత్రం ఢిల్లీకి వెళ్తున్నామని, బీసీ సంఘాల నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

**హైదరాబాద్ ఏప్రిల్ 1(నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమిన్కెనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులున్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం వేయడం కుదరదని ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం భూముల చదును పేరుతో కోర్టు ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని, తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బండి సంజయ్ కుమార్ అన్నారు. కాగా కంచె గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖల్కెంది. ఈ పిల్‌ను న్యాయస్థానం స్వీకరించింది. బుధవారం విచారణ జరగనుంది. ఆ 400 ఎకరాలు హెచ్‌సీయూ భూమి అని, అటవీ భూమిలో వన్య మృగాలకు ఆవాసం ఉండదని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి అమ్మి రూ. వేల కోట్లను దండుకోవాలను కోవడం దుర్మార్గమన్నారు. ఈ క్రమంలో వట ఫౌండేషన్ 400 ఎకరాల వివాదాస్పద భూముల వ్యవహారంపై ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. కంచె గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసరంగా పిటిషన్ స్వీకరించి విచారణ చేపట్టాలని వట ఫౌండేషన్ లాయర్ కోరారు. బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని న్యాయస్థానం పేర్కొంది.

## గూడ్స్ రైళ్ల ఢీ...

**మొదటి పేజీ తరువాయి...**

బర్హైట్‌లో ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఆ తర్వాత మంటలు చెలరేగి రెండు ఇంజిన్లకు మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో లోకో పైలెట్లు సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మరో ముగ్గురు సిఐఎస్ఎఫ్ జవాన్లు సైతం గాయపడినట్లు సమాచారం. ఇక ఈ విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటల్ని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు.

## నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

**మొదటి పేజీ తరువాయి...**

ఏప్రియల్ 2వ తేదీన కేంద్రం మరోసారి లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లును ఆమోదం కోసం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వానికి సవాలుగా మారింది. ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్టంలో సవరణలను ఆమోదింపజేసుకోవడం కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ తీవ్ర కృషి చేస్తోంది. బుధవారం బిల్లు పార్లమెంట్ ముందుకు రాబోతున్న క్రమంలో ప్రభుత్వం దీనిని పాస్ చేయించుకునేందుకు సిద్ధంగా ఉంది. కేంద్రప్రభుత్వం 2024లో వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లను ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నేపథ్యంలో జేపీసీకి పంపేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది. దీంతో బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు ఈ బిల్లును పంపగా.. వివిధ పార్టీలు, మత సంస్థలు, ప్రముఖ వ్యక్తులతో సుదీర్ఘ చర్చల తర్వాత వక్ఫ్ బిల్లు ముసాయిదాను జేపీసీ రూపొందించింది. వక్ఫ్ బిల్లుపై చర్చల సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్న సందర్భాలు చూశాం. ఈ పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును పార్లమెంట్ ఆమోదం పొందుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభలో ప్రస్తుతం ఎన్నికైన సభ్యుల సంఖ్య 543 కాగా వీరిలో స్పీకర్‌ను మినహాయిస్తే ఓటింగ్‌లో పాల్గొనేవారి సంఖ్య 542. వీరిలో బీజేపీ సంఖ్యా బలం 240, మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఎంపీల సంఖ్య 294. లోక్‌సభలో ఏద్కెనా బిల్లు ఆమోదించాలంటే 272 మంది సభ్యుల సాధారణ మెజార్టీ అవసరం కావడంతో లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం పెద్ద కష్టమేమీ కాదు. ప్రతిపక్షాల విషయానికొస్తే కాంగ్రెస్‌కు గరిష్టంగా 99 మంది ఎంపీలు ఉండగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిపి వారి బలం 233. ఎన్డీయే, ఇండియా కూటమిలో భాగస్వామ్యం కాని కొందరు ఎంపీలున్నారు. వీరు ఎవరికి మద్దతు ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే రాజ్యసభలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ప్రస్తుతం ఎగువసభలో సంఖ్యాబలం 236 వీరిలో బీజేపీకి చెందిన రాజ్యసభ సభ్యులు 98 మంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో కలిపితే వీరి సంఖ్య 115. ఆరుగురు నామినేటెడ్ సభ్యులను కలుపుకుంటే ఎన్డీయే బలం 121 అవుతుంది. రాజ్యసభలో ఈ బిల్లును ఆమోదించాలంటే 119 మంది సభ్యులు అవసరం. ఈ పరిస్థితుల్లో సాధారణ మెజార్టీతో పోల్చుకుంటే ఇద్దరు సభ్యుల బలం ఎక్కువుగా ఉంది. విపక్షాలకు సంబంధించి కాంగ్రెస్ నుంచి 27 మంది రాజ్యసభ సభ్యులు ఉండగా ఇండియా కూటమి నుంచి 85 మంది ఉన్నారు. మరోవైపు వైసీపీ నుంచి ప్రస్తుతం ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఉండగా, బీజేడీ నుంచి మరో ఏడుగురు, అన్నాడీఎంకే నుంచి నలుగురు సభ్యులు ఉన్నారు.

## సీజ్ ది షిప్ అన్న పవన్ కళ్యాణ్

**మొదటి పేజీ తరువాయి...**

సీజ్ ది షిప్ అన్న కేసుల్లో కూడా ఎందుకు క్రిమినల్ సెక్షన్లు పెట్టలేదని అడిగారు. తనపై పెట్టింది వేధింపులు కేసు మాత్రమే అని అది చట్టం ప్రకారం క్రిమినల్ కేసు కాదన్నారు. ఇలాంటి బెదిరింపులకు తాను ఎన్నడూ భయపడలేదని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతల ఇళ్ల చుట్టూ పోలీసులే ఉంటున్నారని, అరెస్ట్ చేయడమే వారి పనిగా మారి పోయిందన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జగన్ వెంటే ఉంటామని పేర్ని నాని తెలిపారు. కూటమి తప్పుల్ని ఎండగడుతూనే ఉంటామని అన్నారు. వైఎస్ఆర్ సిపి నుంచి తప్పుకునే ప్రసక్తే లేదని తెలియజేశారు. ఓటేసి గెలిపించిన ప్రజలకు మేలు చేయకుండా వ్యవస్థలను వేధింపులకు వాడుకుంటున్నారని మండి పడ్డారు. ప్రభుత్వానికి జరిగిన నష్టానికి రెట్టింపు సొమ్ము జమ చేశామని చెప్పారు. తన భార్యపై తప్పుడు సెక్షన్లు పెట్టి అరెస్ట్ చేయాలని చూశారని, ఆ సెక్షన్లు వర్తించవని జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసిందని పేర్కొన్నారు. తమ కుటుంబంపై తప్ప ఇప్పటివరకు ఎవరిపైనా క్రిమినల్ కేసు లేదని, 'స్వయంగా పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి 22 వేల టన్నుల బియ్యం పట్టుకున్నా కేసు లేదని అన్నారు. సీజ్ ద గోడౌన్ అన్నా ఎవరిపైనా క్రిమినల్ కేసు లేదని, వారిపై పెట్టింది కేవలం సిక్స్‌ఎ కేసు మాత్రమేనని పేర్నినాని స్పష్టం చేశారు.

## ప్రజల కోసమే నిరంతరం పరుగు

**మొదటి పేజీ తరువాయి...**

తెలంగాణలో ఏపీ కంటే తక్కువ పెన్షన్లని అని తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లాలో పర్యటించిన సిఎం చినగంజాం మండలం కొత్త గొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి. లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తగొల్లపాలెం ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం చేశారు. పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్లు ఇస్తున్నాం. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం. కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ. 33,100 కోట్లు ఖర్చవుతోంది. ఒకప్పుడు నొక్కిన బటన్లన్నీ నేను ఇచ్చే పింఛన్లతో సమానం. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు. ఒక నెల తీసుకోకపోతే, రెండు లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చాం. రెండు నెలలు పింఛన్లు తీసుకోని వారు 93,300 మంది ఉన్నారు. మిగుల్చుకోవాలంటే నెలకు రూ.76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిఎం వివరించారు. కొత్తగొల్లపాలెం టీడీపీకి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మళ్లీ అమరావతిని గాడిన పెట్టామని తెలిపారు. అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిరదన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11 వేల కోట్లు నిధులు తెచ్చామన్నారు. విశాఖకు రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. ఈనెలలోనే డీఎస్సీ పూర్తి చేసి జూన్‌లోగా టీచర్ల నియామకాలు చేపడతామన్నారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని అన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానని విమర్శించే వాళ్ళు కళ్లు తెరిచి చూడాలని అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది తన లక్ష్యమన్నారు. వారసత్వంగా అప్పు వచ్చిందని.. రూ.10 లక్షల కోట్లు అప్పు ఉందని వెల్లడిరచారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మేలో ఇస్తామని ప్రకటించారు. ఎందరు పిల్లలు ఉంటే.. అంతమందికి తల్లికి వందనం ఇస్తామన్నారు. నాలుగు నెలలకు ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టు-బాటు-ధర ఇస్తామని చెప్పారు. మే, జూన్‌లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చెప్పారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బు సంపాదిస్తానని చెప్పారు.అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతానమని.. లండన్‌లో అంబేద్కర్ చదువుకోడానికి బరోడా రాజు సాయం చేశారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు. అబ్దుల్ కలామ్‌కు అయ్యర్ అనే వ్యక్తి ఆపన్న హస్తం అందించారని చెప్పుకొచ్చారు. కలాం చరిత్రలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించారని.. ఇప్పుడు వారి వద్ద రూ.35 వేల కోట్లు పొదుపు డబ్బులు ఉన్నాయని తెలిపారు. సెల్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు.

# ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రకటించారు. ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 44 వేల 394 ప్రభుత్వ పాఠశాలలకు సూపర్ ఫైన్ బియ్యాన్ని మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. మంగళవారం మంత్రి నాదెండ్ల మనోహర్ సచివాలయంలో మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో జారీ చేయనున్నామని స్పష్టం చేశారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడిరపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం నుంచి దీపం 2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నట్లు చమురు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 35 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు ఒక భరోసా ఇస్తూ వారికి 24 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ చేశామని అన్నారు. రూ.8 వేల 279 కోట్లు ధాన్యం కొనుగోలు చెల్లింపులు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. 5 గోదాముల్లో మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే బియ్యం నిల్వ చేసి ప్యాకింగ్ చేయిస్తున్నామని తెలిపారు. రబీలోనూ ఖరీఫ్ బియ్యం కొనుగోలు కొనసాగుతుందని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగానే వ్యవహరిస్తున్నామని అన్నారు. పీడీ యాక్టులోనూ రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను చేర్చామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం

రూ.1600 కోట్లతో ఎండీయూలు కొనుగోలు చేసి దుర్వినియోగం చేసిందని ఆరోపణలు చేశారు. ఎండీయూల కొనుగోలు ఓ పెద్ద కుంభకోణమని షాకింగ్ కామెంట్స్ చేశారు.దీనిపై విచారణ జరుగుతోందని త్వరలోనే ఓ నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లలో కూడా అవినీతి జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. రైతులు ధాన్యాలను అమ్ముకునేందుకు మిల్లుల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చే పరిస్థితి ఉందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లల్లో వాట్సాప్ , జీపీఎస్‌లను సాంకేతికంగా ఉపయోగిస్తున్నామని తెలిపారు. రైతులే వారికి నచ్చిన మిల్లుల వద్ద ధాన్యం అమ్ముకునేలా అవకాశం కల్పించామని చెప్పారు. ఈ సీజన్‌లో చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మాటిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వలో మాదిరిగా ధాన్యం కొనుగోలు చేయలేదని అన్నారు. రబీ సీజన్‌లో రైతులకు ఒక భరోసా కల్పిస్తూ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బీలో 13 లక్షలు 50 వేల మెట్రిక్ టన్నులు పంట వస్తుందని అంచనా వేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సివిల్ స్లపై నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా 2,900 రైతు సహాయక కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 12 వేల మంది సిబ్బంది అందుబాటు-లో ఉంటారని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా దీపం 2 పథకం అమలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల



**రాజానగరం, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** రాజనగరం మండలం కలవచర్ల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కూలీల ద్వారా పామాయిల్ చెట్లకు రింగ్ ట్రెంచెస్ తీసే కార్యక్రమంలో మంగళవారం ఉపాధి హామీ రైతుకూలీలతో కలిసి ఉన్నత అధికారులు సమక్షంలో పాల్గొని కొబ్బరి కాయ కొట్టి స్వయంగా గడ్డపార పట్టుకుని పని ప్రారంభించిన రాజానగరం నియోజకవర్గం శాసన సభ్యులు బలరామకృష్ణ ఈ కార్యక్రమంలో వారి వెంట ఉపాధి హామీ రైతుకూలీలు, ఉన్నత అధికారులు, కలవచర్ల గ్రామ ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చేసిన మాజీ గ్రామ సర్పంచ్ సుజాత



**శామీర్ పేట, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** శామీర్ పేట మండల పరిధిలోని యాడారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం రేషన్ కేంద్రాన్ని యాడారం మాజీ సర్పంచ్ యంజాల సుజాత మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదవాడికి కడుపునిండా మూడు పూటలా అన్నం పెట్టాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ యంజాల సుజాత, విలేజ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మణికొండ నవీన్ మండల మాజీ యూత్ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ చిటుకుల ఆండాలు శ్రీకాంత్ గౌడ్ సీనియర్ నాయకులు అంజిరెడ్డి రాజశేఖర్ రెడ్డి గ్రామ మహిళ అధ్యక్షులు కోడసు జ్యోతి పబోజీ శేఖర్ రేషన్ షాపు నిర్వాహకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చంద్రగిరి వారిపల్లిలో ఎన్టీఆర్ భరోసా పంపిణి



**చంద్రగిరి, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం చంద్రగిరివారిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు టిడిపి నాయకుడు అమర్నాథ్ రెడ్డి మంగళవారం ఉదయం పంపిణి చేశారు. చంద్రగిరి వారిపల్లి గ్రామంలో లబ్ధిదారులకు"ఎన్టీఆర్ భరోస"పెన్షన్ ఇంటి వద్దకే వెళ్లి అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ రాష్ట్రంలో విప్లవాత్మకంగా అమలవుతుందని పేర్కొన్నారు. చంద్రగిరివారిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, యువత, తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమములో పాల్గొని పెన్షన్ దారులకు,వారి ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్స్ పంపిణీ చేయడం జరుగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో సచివాలయ సిబ్బంది యం.విమల,తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలు అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం



**బడంగ్పేట్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని గడ్డి అన్నారం మార్కెట్ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కెఎల్ఆర్ ఆదేశాల మేరకు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడలో వివిధ డివిజన్లలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బంగారు సత్యనారాయణ, బోయపల్లి వెంకటరెడ్డి, నవారు మల్లారెడ్డి, నవారు ప్రభాకర్ రెడ్డి, మల్కా శ్రీధర్ రెడ్డి, రాజు యాదవ్, లక్ష్మయ్య, కొల్లూరు వంశీ, రామిడి శ్రీనివాస్ రెడ్డి, నవారు రాజిరెడ్డి, రామిడి మల్లారెడ్డి, సింగిరెడ్డి జంగారెడ్డి, బాలాపూర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పర్వత్ రవికాంత్ రెడ్డి, సామ వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**మీర్పేట్ సీపీఐ (ఎం) నాయకులు దాసరి బాబును మంగళవారం మీర్పేట్ పోలీసుకు ముందస్తు అరెస్టు చేశారు. ఉచిత పథకాల కోసం యూనివర్సిటీ చెందిన నాలుగు వందల ఎకరాల భూములు అమ్మడానికి వ్యతిరేకంగా పోరాడితే అక్రమ అరెస్టులు చేస్తున్నారని, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఆయన అన్నారు.**

*-బాలాపూర్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):*

## హెచ్ సీయు ఘటనతో.. పోలీసుల అదుపులో బిజెపి నేతలు



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారబోయిన రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి లను గోపనపల్లి లోని నివాసంలో పోలీసులు నిర్బంధించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా గాంధీ కేటాయించిన భూములను యూనివర్సిటీకి కనీస సమాచారం లేకుండా వేలం వేసేందుకు సిద్ధమవడం సిగ్గు చేటన్నారు. సెలవు రోజుల్లో జేసీబీ పనులు చేయించడం ప్రభుత్వ దివాల కొరుతనానికి నిదర్శనం అని అన్నారు. ఈ మధ్య కొత్తతరం విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని, ఇలాంటి సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం అని కొనియాడారు. సెంట్రల్ యూనివర్సిటీ చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటుందని, హైదరాబాద్ భవిష్యత్తును, పిల్లల భవిష్యత్తును రాష్ట్ర ప్రభుత్వం పణంగా పెడుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. యూనివర్సిటీ పిల్లలను అరెస్టు చేసి, జైలుకి పంపించారని చెబుతున్నారని, వారికి అండగా ఉంటామని, వాళ్లకి న్యాయపరంగా అన్ని రకాల సహకారాలు అందిస్తామని, ఆ ఇద్దరు విద్యార్థుల ఆచూకీని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బయట పెట్టాలని డీజీపీకి విజ్ఞప్తి చేశారు. వైస్ ఛాన్సలర్ అనుమతులు లేకుండా పోలీసులు వెళ్తున్నారని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోకి వెళ్లే హక్కు పోలీసులకు ఉండదు. కానీ విచ్చలవిడిగా పోలీసులను పంపించి విద్యార్థులను భయ భ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని, ఆడ పిల్లలను కూడా ఇబ్బందులు పెడుతున్నారని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు లాంటి వాళ్ళు ఈ అంశంలో ఎందుకు మాట్లాడట్లేదని విమర్శించారు. అరెస్టయిన వారిలో జిల్లా నాయకులు బుచ్చిరెడ్డి, వరప్రసాద్, మారం వెంకట్, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జితేందర్, సీనియర్ నాయకులు సురేష్, మల్లేష్, మహేష్, అభిషేక్, సాయి మురళి మొదలగువారు పాల్గొన్నారు.

## ఉప్పల్ లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



**ఉప్పల్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. ఉప్పల్ నియోజకవర్గం వ్యాప్తంగా సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ భరత్ నగర్ లో బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, లింగంపల్లి రామకృష్ణ, బజార్ జగన్నాథ్ గౌడ్, దేవి రెడ్డి, పాశికంటి నాగరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఈగ శంకర్, గొర్రె మహేష్, కోమటి రెడ్డి కృష్ణారెడ్డి, నాగారం వెంకటేష్, పూజారి హనుమంతు, మహంకాళి రాజు, రామ్ రెడ్డి, ప్రేమ్, సుఖ జీవన్, బొడిగ మల్లేష్, బకరం అరుణ్, బజార్ నవీన్ గౌడ్,ప్రశాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, హరిబాబు, కావాలి రామ్, రంగుల శేఖర్, బచ్చరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

**రాజానగరం, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** ఆదర్శ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ కనకరాజు అధ్యక్షతన నాలుగో సంవత్సరం చదువుతున్న బీ ఫార్మసీ విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ లో సెలెక్ట్ అయిన విద్యార్థులకు ఆఫర్ లెటర్ ను ముఖ్య అతిథి భరత్ బాబు అందజేశారు. రాబోయే సంవత్సరంలో ఆదర్శాల్లో నూతనంగా రెండు పీజీ కోర్సులు ప్రారంభం అవుతున్నాయని చైర్మన్ కనకరాజు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు ఈ సంవత్సరంలో మూడు ప్లేస్మెంట్స్ రావడం జరిగిందని అందులో ఎంపిక కాబడిన విద్యార్థు లకు అభినందనలు తెలుపుతూ మరొక రెండు ప్లేస్మెంట్స్ రావటం జరుగుతుందని అన్నారు. ముఖ్య అతిథి భరత్ బాబు మాట్లాడుతూ మా కాలంలో ఉద్యోగాల రావడం చాలా గగనమని, కానీ నేడు ఆదర్శ విద్యార్థులకు చదువుతుండగానే ఉద్యోగంలో ఎంపిక కావడం చాలా అభినందనీయమని, చైర్మన్ కనకరాజు 40 సంవత్సరాలుగా వారితో అనుబంధం ఉందని మారుమూల గ్రామంలో ఇటువంటి కాలేజీని స్థాపించి దిగ్విజయంగా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పొందేటట్టు చేస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కామరాజుపేట ప్రెసిడెంట్ అడప వెంకటరావు ఎంపిక పత్రాలను ఇవ్వడం జరిగింది. తదనంతరం ముఖ్య అతిథి అడప భరత్ బాబును చైర్మన్ కనకరాజు, కోఆర్డినేటర్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ త్రినాధరావు, ఐ ఎస్ ఎస్ ఎస్ డి సి ప్రేమ్ కుమార్ అధ్యాపక బృందం ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామరాజుపేట సొసైటీ ప్రెసిడెంట్ పి.వెంకటేశ్వరరావు, రఘు, ఆదర్శ విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.




## మల్లాపూర్ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ

### లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ నేతలు




**మల్లాపూర్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న బిపిఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి మంగళవారం మల్లాపూర్ డివిజన్ లోని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పథకం కింద ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణి కార్యక్రమాన్ని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 89.73 లక్షల తెల్లరేషన్ కార్డులు ఉండగా, వీటి ద్వారా 2.8 కోట్ల మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారు, రేషన్ దుకాణాల ద్వారా 3.10 కోట్ల మందికి ఉచిత సరుకు బియ్యం అందిస్తామని ముఖ్యమంత్రి తెలిపారని అన్నారు, ఈ పథకానికి ప్రభుత్వం ఏటా రూ.10,600 కోట్లు ఖర్చు చేస్తుందని,సంపన్నులు తినే సన్న బియ్యం పేదవాడికి అందించడం ఒక చారిత్రాత్మక ఘట్టమని, ప్రజలకు పెద్దన్న లాగా ఉన్న ముఖ్యమంత్రి రేవంతన్న, కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ ధన్యవాదాలు తెలియజేస్తున్నారని ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పీజీ. సుదర్శన్, బొంగొని ఉమేష్ గౌడ్,దంతూరి రాజు గౌడ్,మెరుపుల బాలరాజ్ గౌడ్,జమీలా బేగం,కోయలకొండ రాజేష్, పర్వతాలు, ప్రభాకర్ రెడ్డి, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్,ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ కోయగూర బాలరాజ్ గౌడ్,కార్యదర్శి జానీభాయ్,జాఫర్, ఎస్.వి.కిట్టు,సురేష్ గౌడ్, ఎస్సి.సెల్ అధ్యక్షులు మనోహర్, ఎన్ ఎస్ యు ఐ.అధ్యక్షులు బాతరాజు రాహుల్,మహిళా అధ్యక్షురాలు సోనీ గౌడ్, ఫిరోజా?న్, రవి, శైలజ, లక్ష్మి, లావణ్య, సునీత, సాయి, గణేష్, విష్ణు,సందీప్ పాల్గొన్నారు.

## కీలపల్లిలో 63 లక్షలతో 187 పశువుల తొట్లు నిర్మాణం

### భూమి పూజ చేసిన పలమనేరు ఎమ్మెల్యే అమర్



**పలమనేరు, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** గ్రామాల సర్వతోముఖాభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. గంగవరం మండలంలోని కీలపల్లి పంచాయతీ జే.ఆర్. కొత్తపల్లిలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పశువులకు నీటి తొట్టెల నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పూజలు చేసి పనులను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. నియోజకవర్గంలో 62 లక్షల రూపాయలతో 187 నీటి తొట్టెలను నిర్మించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో రైతులకు ఎన్నో ఉపయోగ కరమైన కార్యక్రమాలు చేసుకునేందుకు అవకాశం ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుందని గ్రామాలలో రోడ్లు, మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డ్రామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ రవికుమార్, అసిస్టెంట్ పిడి ఎస్ రవికుమార్, ఎంపీడీవో సురేష్ కుమార్, తహసిల్దార్ మాధవరాజు, ఏపీవో శ్రీనివాసులు, ఏపీఎం హరినాథ్ లతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు సోమశేఖర్ గౌడ్, ప్రతాపరెడ్డి, నాగరాజు రెడ్డి, ఆల్ల కుప్పం రాజన్న, మునస్వామి రెడ్డి, గిరిధర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




రామంతాపూర్ పరిధిలోని అరవింద్ నగర్ కాలనీలో రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ రఫీక్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఉచితంగా ప్రభుత్వ రేషన్ షాపులో సన్నబియ్యం సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ.తోఫిక్, నామ్ రాజిరెడ్డి, రుద్రాల నరసింహ, పూస సత్తయ్య, బొక్క సురేష్, సందీప్, భాస్కర్, ముత్యాల జంగయ్య, శాగా శ్రీధర్, జిల్లు, గొలుసుల స్వామీ, పూస బాలరాజు గాయత్రి గౌడ్, మంగ శోభ, సతీష్ గౌడ్, మొహమ్మద్ షకీల్, అరుణ్ సాయి, మహమ్మద్ మతిన్, నాగ మల్లయ్య, కాసింగౌడ్, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

*-రామంతపూర్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):*

## శ్రీయాన్ కంపెనీలో విద్యుత్ షాక్ తో కార్మికుడి మృతి

### నిత్యం ప్రమాదాలు చోటు చేసు కుంటున్నా పట్టించుకోని యాజమాన్యం



**మనోహరాబాద్, ఏప్రిల్ 4 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని టీజి ఐఐసి కొండాపూర్ లోని శ్రీయాన్ పాలిమర్స్ కంపెనీలో యాజమాన్యపు నిర్లక్ష్యంతో విద్యుత్ షాక్ తో రఘునాథ్ (23) అనే యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. సోమవారం సాయంత్రం విధులు నిర్వహించే క్రమంలో వచ్చి పనిచేస్తుండగా విద్యుత్తు తీగ ఇనుప రాడ్ పై పడి ఉన్నదని గమనించలేని వర్కర్ కు విద్యుత్ షాక్ తగలడంతో కేకలు వేసి కుప్పకూలడం జరిగింది. దీన్ని గమనించిన మరో యువకుడు అతని తప్పించే క్రమంలో అతనికి గాయాలయ్యాయి, షాక్ కు గురైన వ్యక్తిని తక్షణమే ఓ ప్రైవేట్ హాస్పటల్ కు తరలిస్తుండగా అప్పటికే చని పోయాడని నిర్ధారించారు. కంపెనీలో ఇతర ఇతర రాష్ట్రాల నుండి వలసవచ్చి పని చేస్తున్న కార్మికులు మాట్లాడుతూ మాకు ఎలాంటి సౌకర్యాలు లేవని, ప్రమాదాలు జరిగితే యాజమాన్యం పాటించుకోదని వారి ఆవేదన వ్యక్త పరిచారు.-

## పంటపల్లిలో పశువుల నీటి తొట్టె నిర్మాణాలకు భూమి పూజ



**చంద్రగిరి, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** పాకాల మండలం పంటపల్లిలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పశువుల తొట్టెల నిర్మాణాల భూమి పూజ టిడిపి నాయకుడు నంగా బాబురెడ్డి,ప్రదీప్ రెడ్డి,స్థానిక నాయకులతో కలిసి చేసి మంగళవారం ప్రారంభించారు.అలాగే మండలంలోని ప్రతి పంచాయతీలలో వేసవి కాలం దృష్ట్యా మూగ జీవాలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండ దాహం తీర్చడానికి పశువుల నీటి తొట్టెలు ఏర్పాటు చేసి,స్థానిక నాయకుల సమక్షంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలతో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సూచనలతో వేసవి కాలం దృష్ట్యా ఉపాధి హామీ పథకం నిధులతో మూగ జీవాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పశువుల దాహం తీర్చడానికి ప్రత్యేక నీటి తొట్టె లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో నీటి తొట్టెల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, వాటి నిర్మాణాల కోసం ఒక్కొక్క నీటి తొట్టెకు 33,200 రూపాయలు ఖర్చు అవుతుందని తెలిపారు.వీలైనంత త్వరగా అన్ని ప్రాంతాల్లో నిర్మాణాలను ఏర్పాటు చేసి పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

## క్యూలైన్ భక్తులకు మజ్జిగ పంపిణీ



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు క్యూలైన్లో వచ్చే భక్తులకు వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు మంగళవారం నుంచి క్యూలైన్లో వచ్చే భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈఓ సతీష్ మాలిక్, సూపరింటెండెంట్ అండ్ సిఎస్ఓ నాగభూషణం యాదవ్, దేవస్థానం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్నబియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా బీజేఎంసీ పద్మశ్రీ కాలనిలో సన్నబియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభించి ప్రజలకు అందించిన్న స్థానిక కార్పొరేటర్ పద్మావతి.




రాపర్తిలో మంగళవారం స్కూల్ రహదారి ప్రక్కన చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన జైపాల్ పటేల్ మాట్లాడుతూ వేసవిలో పేదల దాహార్తి తీర్చేందుకు ప్రతి సంవత్సరం లాగే చలివేంద్రం ఏర్పాటు చేశానని నిత్యం బాచేపల్లి నుండి కిష్టాపూర్, కల్వేర్ మండలానికి ప్రజలు నిత్యం వెళుతుంటారు. అలాగే ప్రయాణికులు బాటసారులు అనేకమంది రాపర్తి వెళ్తారని అందుకోసమే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

*-కల్వేర్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):*

## బిక్కవోలులో నూతన పింఛన్ల పంపిణీ



**బిక్కవోలు, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తేతల సుమ అధ్యక్షతన శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం కాలంలో కొంతమందికి అర్హులైనా సరే అనేక కారణాలు చూపుతూ పింఛన్ మంజూరు చేయలేదని, అటువంటి వారికి కూటమి ప్రభుత్వం వచ్చాక వారికి న్యాయం చేయడం జరిగిందని అందులో భాగంగా బిక్కవోలు మండలం లోని 39 మందికి నూతన పింఛన్ పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు.

## నేటి తరం తప్పని సరిగా కరాటే నేర్చుకోవాలి



**మహేశ్వరం, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** నేటి తరం పిల్లలు తప్పనిసరిగా కరాటే నేర్చుకోవాల్సిన అవసరముందని కౌన్సిలర్ రవి నాయక్ అన్నారు. తుక్కుగూడ బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో ఇంటర్నేషనల్ బుడాఖాన్ బ్లాక్ బెల్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ రవి నాయక్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి హాజరై ప్రతిభను చాటిన విద్యార్థులకు సర్టిఫికెట్, బెల్ట్ ను ప్రదానం చేశారు. అభినందించారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వచ్చిన మార్పులతో శరీరానికి శ్రమ లేకపోవడంతో ఆరోగ్యపరంగా ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. రోజూ కొంత సమయం ఆటలతో పాటు ఆత్మరక్షణకు ఉపయోగపడే కరాటే శిక్షణకు కేటాయించాలని సూచించారు. కరాటే లో విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు రవీందర్, ఈ.శివ నాయక్, జె.శివ నాయక్, నరేష్ నాయక్, రాజేష్, తరుణ్, లేడీ కోచర్స్ శివాని, స్నేహ విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్షన్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** తిరుపతిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంగళవారం ఉదయం పల్లె వీధి, ఎల్లపురెడ్డి కాలనీలల్లో లబ్ధిదారులకు పెన్షన్ లను పంపిణీ చేశారు. నగరంలో 18,714 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 21లక్షల 47వేల రూపాయలు అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను ప్రతి నెలా ఒకటవ తేదీ ప్రభుత్వం ఇస్తోందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు లబ్దిదారులకు పెంచిన పెన్షన్ లను ఎన్డీఎ కూటమి ప్రభుత్వం వస్తుందన్నారు. గత ప్రభుత్వం రెండు వేల నుంచి మూడు వేలకు పెంచేందుకు ఐదేళ్లు తీసుకుందని ఆయన ఆరోపించారు. లబ్ధిదారులకు ఇచ్చిన పెన్షన్ కన్నా గత ప్రభుత్వం పబ్లిసిటీకి పెట్టిన ఖర్చే ఎక్కువన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఎన్నికల హామీలు నెరవేర్చడంలో ముందున్నారని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత సీఎం, డిప్యూటీ సీఎం లు ఇస్తున్నారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన మూడు నెలలకే ఇది మంచి ప్రభుత్వమని ప్రజల చేత అనిపించుకుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షం అనేది లేకుండా ప్రజలు తీర్పు ఇస్తారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## పెట్టికోటలో టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని పెట్టికోట గ్రామంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి కార్యకర్తలకు మండల తెలుగు యువత అధ్యక్షుడు గొంగటి హుసేన్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్డులను పెద్ద ఎత్తున మంగళవారం నాడు టిడిపి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ఇల్లందు, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బాలాజీ నగర్ పంచాయితీలో గల రేషన్ షాపులో సరఫరాల శాఖ అధికారులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు దొడ్డు బియ్యం సన్న బియ్యం కు వ్యత్యాసం గమనించాలని అన్నారు. కాంగ్రెస్ బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంటే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సన్న బియ్యం ఇస్తామంటూ ప్రకటనలకే పరిమితమైందని కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణ చేసిందంటూ పేర్కొన్నారు. సంక్షేమ అభివృద్ధి సమపాలనలో అందించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమన్నారు. శ్రీమంతుడు తినే సన్న బియ్యం ప్రతి పేదవాడికి అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం మంచి సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఆర్ఐ ముత్తయ్య,ఆర్ఐ(సిస్) సోయం రాంబాబు, మడుగు సాంబమూర్తి,మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ సర్పంచ్ పాయం స్వాతి, మండల అధ్యక్షులు పులి సైదులు, రేషన్ డీలర్ శబరిస్, పిఈ ఎస్ ఏ ఉపాధ్యక్షులు పాయం అంజనేయులు, కాబట్టి భార్గవ్, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, చీమల మల్లేష్, సూరపాక హనుమంత్,రుద్ర రామస్వామి, పాల సతీష్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత కార్పొరేషన్ కోసం కలిసి రావాలి

- బాలాపూర్ గ్రామంలో ఏకగ్రీవ తీర్మానం
- మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్



**బాలాపూర్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** డ్రగ్స్ రహిత బడంగ్పేట్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దడానికి అన్ని పార్టీలు ఏకగ్రీవ తీర్మానం కోసం ముందుకు రావాలని బడంగ్పేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రామ్ శేఖర్ పేర్కొన్నారు. డ్రగ్స్ మహమ్మారిని ఎదుర్కోవడానికి బాలాపూర్ గ్రామంలో అన్ని పార్టీలు, అన్ని సంఘాలు కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేశాయని, అదే విధంగా కార్పొరేషన్ పరిధిలో డ్రగ్స్ రహిత సమాజం ఏర్పాటు కోసం అందరూ కలిసికట్టుగా రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రెస్ నోట్ విడుదల చేస్తూ గ్రామాలలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు 24/7 విచ్చలవిడిగా దొరుకుతున్నాయని, సమాజ హితం కోసం వీటిని అరికట్టేందుకు బాధ్యతాయుతంగా అందరూ ముందుకు రావాలని, కొంతమంది యువత మత్తులో మునిగి తేలుతుందని, వారు ఉదయాన్నే మత్తు పదార్థాలు సేవించడం వల్ల జీవనాధారమైన పనికి పోలేక పోతున్నారని, దానితో కుటుంబాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలు వినియోగంలో చిన్న పెద్ద లేకుండా కొందరు అలవాటు పడుతున్నారని, దానితో అలవాటు వారి కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోతున్నాయని వారికి సమాజంలో గౌరవం లేకుండా ఉన్నారని అన్నారు. ఇటీవల మీడియాలో వస్తున్న అక్కడక్కడ జరిగిన కొన్ని కథనాల చూస్తే ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయని అన్నారు. రెండు రోజుల క్రితం నాగర్ కర్నూల్ జిల్లాలో అత్యాచారానికి ఒడిగట్టిన పాల్గొన్న ఎనిమిది మంది యువకుల మానసిక స్థితిని గమనిస్తే వారి పైశాచికత్వం అర్థం చేసుకోవచ్చని అన్నారు. అందువలన బాలాపూర్ గ్రామంలో డ్రగ్స్ రహిత గ్రామముగా తీర్చిదిద్దుట కోసం అన్ని పార్టీల తీర్మానం చేసిన విధంగానే కార్పొరేషన్ పరిధి లోని అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు కలిసి రావాలని ఆయన కోరారు.

# గోల్కొండ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.పివి శ్రీనివాసరావు



**గోల్కొండ, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** అనారోగ్య లక్షణాలతో ఆరోగ్య కేంద్రానికి సందర్శించిన ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులై వారు ఇంటికి చేరుకోవాలన్నదే లక్ష్యంగా తమతోపాటు డాక్టర్లు, వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని నగరంలోని గోల్కొండ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.వి. శ్రీనివాసరావు, ఆర్. ఎం. ఓ డాక్టర్ ఆర్. రాకేష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోల్కొండ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి 100 పడకలతో కొనసాగుతుందని పేర్కొన్నారు. వైద్య సేవలో నిమిత్తం గోల్కొండ ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలతోపాటు, రంగారెడ్డి జిల్లా పరిధిలోని వివిధ గ్రామాల నుంచి ఆరోగ్య కేంద్రానికి సందర్శించి వైద్య సేవలు పొందుతున్నారని వివరించారు. ఓ.పి విభాగానికి రోజుకు 700 మంది నుండి 800 మంది వరకు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా ప్రసూతి వైద్య విభాగంలో నెలకు వందమంది గర్భిణీ స్త్రీల వరకు సుఖ ప్రసవాలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టంగా వివరించారు. మహిళలకు, బాలికలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మెడిసిన్ వైద్య విభాగం, సర్జరీ వైద్య విభాగం, ప్రసూతి వైద్య విభాగం, ఎముకల వైద్య విభాగం, చిన్న పిల్లల వైద్య విభాగం, దంత వైద్య విభాగం, చెవి ముక్కు గొంతు వైద్య విభాగంతో పాటు వివిధ వైద్య నిపుణులు రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. దీంతోపాటు ఆరు పడకలతో డయాలసిస్ కేంద్రం కొనసాగుతుందని వెల్లడించారు. ప్రజలు గోల్కొండ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి, హెడ్ నర్స్ రోహిణి, హెడ్ నర్స్ విజిత ఉన్నారు.

# నడి రోడ్డుపై మందు బాబుల చిందులు

- రోడ్డు, దేవాలయ పరిసరాల్లో మద్యం సేవిస్తున్న వైనం
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ పోలీసుల ఊగిసలాట




**అంబర్ పేట్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ చే నెంబర్ వద్ద జనవాసాలను అనుకుని ఏర్పాటు చేసిన శ్రీ మహంకాళి వైన్ మార్ట్ ను తరలించాలని స్థానిక ప్రజలు ప్రభుత్వానికి, ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. జనవాసాలను ఆనుకొని, హనుమాన్ దేవాలయానికి కూత వేటు దూరంలో ఈ వైన్ షాప్ ఏర్పాటుకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు అనుమతించడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనవాసాల మధ్య, ప్రధాన రహదారిని అనుకుని వైన్ షాపును ఏర్పాటు చేయడం వల్ల ఇక్కడ రోడ్డుపై అక్రమ పార్కింగ్ పెరిగిపోయిందని వారంటున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా మందుబాబులు ఇక్కడ బహిరంగంగా మద్యం సేవిస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వైన్ షాప్ కు పర్మిట్ రూమ్ ఉన్నప్పటికీ మందుబాబులు రోడ్లపై, అపార్ట్మెంట్ల ముందు కూర్చుని బహిరంగల మద్యం సేవిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. పక్కనే ఉన్న సాయి కాంప్లెక్స్, టిఫిన్ సెంటర్ ముందు, హనుమాన్ దేవాలయం పరిసరాల్లో మందుబాబులు దర్జాగా కూర్చుని, ఆటోలలో కూర్చొని మద్యం సేవిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. వైన్ షాప్ పరిసరాల్లో అర్ధరాత్రుళ్ల వరకు మందుబాబులు చిత్తుగా మద్యం సేవిస్తూ స్థానికంగా నానా హంగామా సృష్టిస్తున్నారని వారు పేర్కొంటున్నారు. ప్రతినిత్యం ఇక్కడ మందు బాబుల నడుమ గొడవలు జరుగుతూ యుద్ధ వాతావరణం నెలకొంటుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వైన్ షాప్ పరిసరాలు నిత్యం మందుబాబుల న్యూసెన్స్ కారణంగా కూరగాయలు కొనడానికి, ఇతరత్రా పనుల కోసం వెళ్లే మహిళలు, యువతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బస్తీ వాసులు తెలిపారు. జనవాసాల మధ్య, దేవాలయానికి సమీపంలో ఈ వైన్ షాప్ ఏర్పాటు చేయడం వల్ల తాము భవిష్యత్తులో మందు బాబులతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తాము గతంలోనే కాచిగూడ ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోలేదని, వైన్ షాప్ ఏర్పాటుకు అనుమతించారని వారు తెలిపారు. మందుబాబులు బహిరంగంగా మద్యం సేవిస్తున్న విషయాన్ని అంబర్ పేట, పెట్రో కార్, బ్లూ కోర్స్ పోలీసులు గమనిస్తున్నా, వారిపై చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.





గోల్నాక డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో కృష్ణానగర్ లో నిర్వహించిన ఎల్లమ్మ పండుగ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్.

*-అంబర్ పేట, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):*

## ప్రేమ్ నగర్ లో కార్పొరేటర్ పర్యటన



**అంబర్ పేట, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ డివిజన్ ప్రేమ్ నగర్ ఓల్డ్ ఏజ్ హోమ్ గల్లీలో మంగళవారం కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలో లోప్రెషర్ తో మంచినీరు సరఫరా అవుతుందని, తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని మంచినీటి సరఫరాలో, లో ప్రెషర్ లేకుండా చూడాలని,ప్రజలకు తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్ చారి, బస్తీ వాసులు పార్వతి, సుగుణమ్మ, మంజుల, రజిని, చిట్టి,అశ్విని, పద్మ, ప్రియాంక, శివ, నారాయణ, సూరి తదితరులు పాల్గొన్నారు.

## మనోహరాబాద్ లో వైద్య సేవలను తనిఖీ చేసిన కలెక్టర్



**మనోహరాబాద్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ఈ సందర్భంగా మనోహరాబాద్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు, ముఖ్యంగా రోగులకు వైద్యులు సరైన క్రమంలో చికిత్స అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. వివిధ వార్డుల్లో కలిగి రోగులను పరిశీలించారు మెరుగైన వైద్యాన్ని రోగులకు అందించాలని వైద్యులకు సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులకు మందులు కిట్స్ ను సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. ఇందులో స్థానిక డాక్టర్లు తదితరులు ఉన్నారు.

## మద్యం తాగి ట్యాంకర్ నడిపిన డ్రైవర్



**నింబోలి అడ్డ, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో చిత్తుగా మద్యం తాగి వాటర్ ట్యాంకర్ నడిపిన డ్రైవర్ పట్టుబడ్డాడు. మంగళవారం ఉదయం నింబోలి అడ్డా వద్ద ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది స్పెషల్ డ్రైవ్ ద్వారా వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. అదే సమయంలో వాటర్ ట్యాంకర్ నడుపుకుంటూ డ్రైవర్ ప్రతిక్ సోన్ కాంబ్లే అటువైపు వచ్చాడు. ట్రాఫిక్ పోలీసులు వాటర్ ట్యాంకర్ ను ఆపి డ్రైవర్ ప్రతిక్ సోన్ కాంబ్లేకు డిడి చెక్ చేయగా ఆల్కహాల్ 205గా నమోదు అయ్యింది. అతనిపై ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి టాంకర్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పమన్నారు. వాటర్ ట్యాంకర్ డ్రైవర్లు మద్యం తాగి ప్రమాద భూరితంగా వాహనాలను నడపరాదని ఆయన సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్ సి తమ వద్ద పెట్టుకుని ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా వాహనాలను నడపాలని సీఐ పేర్కొన్నారు.

## ఇందర్ చేడ్ గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభం



**తాండూరు, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల పరిధిలోని ఇందర్ చెడు గ్రామం అభివృద్ధి పథంలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాణప్ప మాట్లాడుతూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో ఇందర్చేడ్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో కొనసాగించడం జరుగుతుందని వెల్లడించారు. రూ.. 13 లక్షలతో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులను గత మార్చి నెలలో పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎన్ ఆర్ జి.ఎస్ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి తోడ్పాటుతో గ్రామంలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేయాలని కృషి చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము, భీమప్ప పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణంలోని స్థానిక జగదంబ సెంటర్ లో గల ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు షాపు వద్ద ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి చలివేంద్రాన్ని నియోజవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతూ ఉన్నందున ప్రజల దాహం తీర్చేందుకు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, నరేంద్రుల అను, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, కండె రమేష్,చందా భద్రం, సుబ్బారావు, దివ్వెల నాగేశ్వరరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్, సత్య ందర్, నాగరాజు ఉపేందర్ నాథ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి కుప్పలు చెత్తను తరలించండి

### కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్



**అంబర్ పేట, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ లో ని కృష్ణా నగర్ లో డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలో రోడ్డు కిరువైపులా మట్టి కుప్పలు, చెత్తా చెదారం ఉండడానికి గమనించిన కార్పొరేటర్ అధికారులకు ఫోన్ చేశారు. వెంటనే మట్టి కుప్పలు, చెత్తను తరలించాలని ఆదేశించారు. డివిజన్ లోని అన్ని ప్రాంతాల్లో చెత్తాచెదారం, మట్టి కుప్పలు ఎప్పటికప్పుడు పరిశీలించి వాటిపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. డివిజన్ అభివృద్ధి లక్ష్యమని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## గ్రూప్ - 1 ర్యాంకర్ ను అభినందించిన ఎమ్మెల్యే సబిత



**బాలాపూర్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్-1ఫలితాలలో మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన సిద్దాల లావణ్య, బీరప్పల కుమార్తె కృత్తిక రాష్ట్రస్థాయిలో 5 వ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటింది. ఆమె విజయాన్ని గౌరవిస్తూ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే, పటోళ్ల సబితారెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టిలో మెరిసిన మాణిక్యం లాంటి కృత్తిక, కష్టానికి లభించే ఫలితానికి ప్రతీక. ఆమె భవిష్యత్తులో ఉన్నతమైన పదవిని చేపట్టబోతుండటం గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు నాయకులు, ప్రముఖులు పాల్గొని కృత్తికను అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ భూముల జోలికొస్తే రాష్ట్రా వ్యాప్తంగా ఉద్యమలు

### ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.వై.ప్రణయ్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మరో మారు బుల్డోజరుల ప్రభుత్వం నడుస్తుందని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే.వై.ప్రణయ్ అన్నారు.ప్రజా సంఘాల నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి ఆర్జిఐఏ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు నీరటి మల్లేష్, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే.వై.ప్రణయ్ లు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టులు చేస్తున్నారన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో సామెల్, పవన్ కుమార్,విజయ్ తదితరులు ఉన్నారు.

# నియంతృత్వ విధానాలను మానుకోవాలి

- హెచ్ సియు భూములను వేలం వేసే చర్యలను ఉపసంహ రించుకోవాలి
- సిపిఎం,ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ నాయకులు అక్రమ అరెస్టులను ఖండించండి



**వలిగొండ, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల ఆక్రమణ పై అనుసరిస్తున్న నియంతృత్వ విధానాలు మానుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి హెచ్చరించారు. హెచ్ సి యు భూముల పరిరక్షణ కోసం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ,సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులను ప్రజలందరూ ఖండించాలని అయన కోరారు. మంగళవారం సిపిఎం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల సంరక్షణ కోసం నిర్వహించ బోయే ధర్నాకు ముందస్తుగా వలిగొండ ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ,సిపిఎం నాయకుల అక్రమ అరెస్టు సందర్భంగా ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు ప్రజా ప్రభుత్వమని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో నియంతృత్వంతో ఆప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతుందని దీని పర్యవసానం ప్రభుత్వం ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. గత 21 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలు ధారాదత్తం చేసిన యూనివర్సిటీ భూములను సుప్రీంకోర్టులో పోరాడి సాధించామని గొప్పలు చెబుతూనే వాటిని తిరిగి కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా వేలం వేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ ప్రపంచ ప్రసిద్ధిచెందిదని అనేకమంది మేధావులను,శాస్త్రవేత్తలను తయారు చేసేందుకు ఉత్పత్తి కేంద్రంగా ఉన్న యూనివర్సిటీ భూములను కాజేసేందుకు ప్రయత్నం చేస్తుంటే యూనివర్సిటీ విద్యార్థులు ఏరకంగా ఊరుకుంటారని ప్రశ్నించారు.వారి పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. హైదరాబాద్ మహానగరానికి ఆక్సిజన్ అందించే ఒక కేంద్రంగా ఉన్న యూనివర్సిటీ అడవులను ధ్వంసం చేయడమేనని యూనివర్సిటీకే కాకుండా హైదరాబాద్ మహానగరానికి ఇది అత్యంత ప్రమాదమని ఇప్పటికైనా ప్రభుత్వం వెనక్కు తగ్గాలని యూనివర్సిటీ విద్యార్థులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ,సిపిఎం నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయినవారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ధ్యానబోయిన యాదగిరి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మైసోళ్ల నరేందర్ పాల్గొన్నారు.

# త్వరలో అందుబాటులోకి రానున్న రైల్వే స్టేషన్

### స్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ



**తిరుపతి, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల శ్రీవారి పాదాల చెంత, అత్యాధునిక సౌకర్యాలతో తిరుపతి రైల్వే స్టేషన్ రూపుదిద్దుకుంటుంది. భక్తుల రద్దీకి అనుగుణంగా మారుతున్న కాలానికి అనుగుణంగా రైల్వే స్టేషన్‌ను ఆధునికంగా తీర్చిదిద్దేందుకు రైల్వే శాఖ విశేష కృషి చేస్తోంది. ఈ సందర్భంగా మంగళవారం మీడియా సమావేశంలో రైల్వే స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ త్వరలోనే ఈ స్టేషన్‌ను ప్రయాణికుల సేవలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నామని పేర్కొన్నారు. సత్యనారాయణ మాట్లాడుతూ తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునికీకరణ సుందరీకరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. ప్రాజెక్టు వ్యయం మొదటి దశ 300 కోట్ల రూపాయలని తెలిపారు. మొదటి దశలో మూడు అంతస్తులు, రెండవ దశలో మొత్తం10 అంతస్తులు నిర్మాణం చేపడతారని వివరించారు. ఈ ప్రాజెక్టులో ప్రయాణికుల సౌకర్యాలకు పెద్దపీట వేస్తూ, 20 లిఫ్టులు, 22 ఎస్కలేటర్లు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. తిరుపతి రైల్వే స్టేషన్ దేశంలోనే ప్రముఖ రైల్వే స్టేషన్లలో ఒకటిగా అవతరించబోతోందని కుప్పాల సత్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధునిక సౌకర్యాలతో విశాలమైన వసతులతో రైల్వే స్టేషన్ కొత్త హంగులను సంతరించుకోనుంది. అధునాతన సౌకర్యాలు, శుభ్రమైన పరిసరాలు, ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా ఈ రైల్వే స్టేషన్‌ను దేశంలోనే ఆదర్శప్రాయంగా నిలబెట్టే లక్ష్యంతో ప్రాజెక్టు కొనసాగుతోందని సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా స్టేషన్ మాస్టర్ చిన్న రెడ్డప్ప, ఆర్‌పీఎఫ్, జిఆర్‌పీఎఫ్, కన్స్ట్రక్షన్ సూపర్వైజర్లు, ఇంజనీర్లు, ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీన్ హిల్స్ కాలనీలో పంచాంగ శ్రవణం



**సరూర్ నగర్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** ఆర్కే పురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ పార్కులో అభ్యుదయ మహిళా మండలి, గ్రీన్ హిల్స్ కాలనీ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగోల్ కు చెందిన పండితులు ఆదిశేష శర్మ పంచాంగ శ్రవణమును శ్రోతులకు వినిపించారు. ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసే పండుగ ఉగాది అని, ఆరు రుచులతో ఆరంభం మనసుకు తెచ్చేను తరగని సంతోషం, పచ్చడిలాగే అందరి జీవితాలు షడ్రుచులతో సంగమంగా మారాలని అన్నారు. సరికొత్త ఆశలు, నిండైన నవ్వుల ఆనందం శ్రేయస్సు సంతృప్తిని కొత్త కలలతో కొత్త ఆశలతో కొత్త భావాలతో కొత్త ఆలోచనలతో జీవితంలో మరింత ముందుకు సాగుతూ మరింత ఎదగాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి విశ్వావసు నామ సంవత్సర ఉగాది శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రోడ్ నెంబర్ - 3 లోని అనాథ శరణాలయానికి ఉగాది పండుగ సందర్భంగా పిండి వంటలు, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ మహిళా మండలి అధ్యక్షురాలు పుష్పలత రెడ్డి సెక్రెటరీ అర్చన ట్రెజరర్ కృష్ణవేణి వైస్ ప్రెసిడెంట్లు గీతారెడ్డి, విజయలక్ష్మి, కాలనీ ప్రముఖులు పాశం సురేందర్ రెడ్డి, సతీష్, ధనంజయ, సేతు మాధవ, కే.వి.రావు, పైలా సంజీవరెడ్డి, యాదయ్య గౌడ్, పంతులు అదిశేషా శర్మ బండ్లగూడ, నరసి రెడ్డి, లింగస్వామి గౌడ్, వేణు గోపాల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షపాతి కాంగ్రేస్ ప్రభుత్వం



### మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 1(నిఘా న్యూస్):** పేద ప్రజల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించి ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండల పరిధిలోని అనాజ్ పూర్ గ్రామంలో రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమని పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అని అన్నారు.ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే మన ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెప్మా సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే



**పలమనేరు, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** పలమనేరు మెప్మా సంఘ సభ్యులను పలమనేర్ ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి మంగళవారం అభినందించారు. ఎస్ హెచ్ జి ఉత్పత్తులను ఆన్ లైన్ లో ప్లాట్ ఫాం ద్వారా మార్చ్ 8న లక్ష పదమూడు వేల పైచిలుకు కొనుగోలు చేసిన సందర్భంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ను సాధించారు. దీంతో వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్ ప్రధానం చేస్తూ వారందరిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వి రమణారెడ్డి, మెప్మా సిఎంఎం బాబా, సీవో లు, ఆర్పీలు టీడీపీ నాయకులు ఖాజాపీర్, నాగరాజు, మదన్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ

### గంటల పాటురోడ్డుపై వృథాగా పోయిన నీరు



**పెబ్బేరు, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండల కేంద్రం సమీపంలోని తోమాలపల్లి జాతీయ రహదారి ప్రక్కన మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ అయ్యింది. దాంతో సుమారు కొన్ని గంటల పాటు నీరు రోడ్డుపై వృథాగా పారింది. నీరంతా రోడ్డుపై నిలవడంతో మడుగును తలపించింది. ఓ వైపు ప్రజలు తాగడానికి నీరు లేక ఇబ్బందులు పడుతుంటే మిషన్ భగీరథ పైపులైన్ మండలంలో రోజూ ఏదో ఒకచోట లీకేజీ కావడంపై విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. లీకేజీ ప్రాబ్లమా లేక రోడ్డు వెంట వెళ్లే వాహనాలు గుద్దడం వల్ల లీకేజీ అయిందా అని స్థానికులు ప్రశ్నించారు. ఇంత జరిగిన సంబంధించిన అధికారులు రాకపోవడం గమనార్హం.

## మహాత్మా పులే ఉత్సవాలకు ఆహ్వానం

### స్పీకర్ గడ్డం ప్రసాద్, ప్రముఖులకుఆహ్వాన పత్రికను అందించిన సభ్యులు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పులే ఉత్సవాలకు రావాలని కోరుతూ ఉత్సవ కమిటీ సభ్యులు మంగళవారం, తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో,ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, లను వేరువేరుగా వారి నివాసల్లో కలసి ఆహ్వాన పత్రికను అందించారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కె.కృష్ణమ చారి, మాజీ అధ్యక్షులు డి.సత్యనారాయణ ముదిరాజ్,కరణం యాదయ్య ముదిరాజ్,అడికె అర్జున్,భంగి శ్రీను, మల్లికార్జున గౌడ్, కొండల్ ముదిరాజ్, ప్రస్తుత ఉత్సవాల అధ్యక్షుడు బండారి శంకర్, ఉపాధ్యక్షులు నారమోని రాధ కృష్ణ,వేముల రమేష్,బోయ రమేష్,కె.కిరణ్ చారి,హరికిషన్ జి, ప్రధాన కార్యదర్శి ముడుమాల శ్రీకాంత్,సంయుక్త కార్యదర్శిలు చెరుకుల రవి, మామిళ్ళ మహేష్, దయానంద్, కోశాధికారి పుంజ్జాల శ్రీనివాస్ గౌడ్,ఉప కోశాధికారి వర్కల చందు,మీడియా సెల్ కన్వీనర్ బుడిగేల బాబు రావు,రఘు యాదవ్,పుస్తకాల వంశీ,సురేష్ ముదిరాజ్,పిట్టల జైహిందూ ముదిరాజ్, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



**దమ్మపేట, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉగాది పండుగ పురస్కరించుకొని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభించారు. ఈ పథకంలో భాగంగా దమ్మపేట మండల కేంద్రంలో గిరిజన సహకార సంస్థ రేషన్ షాప్ లో సన్నం బియ్యం పథకంని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారుడికి ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తాము అని చెప్పారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లాభం చేకూరనుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీసీసీ డైరెక్టర్ రాజేష్, మేనేజర్ పాపారావు, డిప్యూటీ తహశీల్దార్ వాణీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, చిన్నంశెట్టి చిట్టిబాబు, గట్ల సర్వేశ్వరరావు, చామర్తి గోపిశాస్త్రి, వేముల శ్రీను, చిలకా శ్రీను, గట్ల వెంకటేశ్వరరావు, చక్రాల మల్లేశ్వరరావు, లబ్ధిదారులు, జిసిసి కార్యాలయ సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అర్బన్ అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ బీజేపీ పార్టీ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించి అభినంధించి శుభాకాంక్షలు తెలియజేసిన అర్బన్ జిల్లా ప్రధానకార్యదర్శి వై.శ్రీధర్,జిల్లా రూరల్ మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, సన్మానించిన వారిలో, రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు జి.బాబురావు సీనియర్ నాయకులు యాదగిరి, వై.గోపాల్, తదితరులు ఉన్నారు.

## అమడాలలో పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి




**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** కోయిలకుంట్ల మండలంలోని అమడాల గ్రామంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మంగళవారం పర్యటించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పూలతో మన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ను వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షులు భూపాల్ గౌడ్ కు ఘన సన్మానం



**మహేశ్వరంం, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** నూతనంగా ఎన్నికైన బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పతంగిరాజు భూపాల్ గౌడ్ కలిసిన జల్పల్లి మున్సిపాలిటీ బిజెపి, బీజేవైఎం నాయకులు జల్పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు వివేకానంద కపిల్ గౌడ్ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు శాంతా కుమార్, జల్పల్లి మున్సిపాలిటీ బిజెపి ప్రధాన కార్యదర్శి మనోజ్, జల్పల్లి మున్సిపాలిటీ బీజేవైఎం అధ్యక్షులు పెబ్బేటి నాగార్జున, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యుడు హరికృష్ణ ,బీజేవైఎం కార్యదర్శి శివ, బిజెపి నాయకుడు మల్ రెడ్డి, మనోజ్ కుమార్, కిట్టు సురేష్ తదితరులు ఉన్నారు.

## మద్దూర్ లో ట్రాక్టర్ మెకానిక్ షెడ్డు దగ్ధం



**మద్దూర్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో మంగళవారం మున్సిపాలిటీ కార్మికుల నిర్లక్ష్యం వల్ల ట్రాక్టర్ మెకానిక్ షెడ్డుకు మంటలు అంటుకొని ఆ షెడ్డులో ఉన్న ఇంజన్ ఆయిల్, ట్రాక్టర్ స్పేర్ పార్ట్స్ దగ్ధం అయ్యాయని షాప్ యజమాని అశోక్ రెడ్డి తెలిపారు.వివరాల్లోకి వెళితే ఉగాది పండుగ సందర్భంగా తమ కుటుంబంతో కలిసి సొంత ఊరు వనపర్తి జిల్లా సవాయిగూడానికి వెళ్లడం జరిగిందని అన్నారు. మద్దూరు మున్సిపాలిటీ సిబ్బంది వార్డులో శుభ్రం చేసే సందర్భంగా తన షెడ్డు పక్కన ఉన్న చెత్తను కాల్చడంతో షెడ్డులో ఉన్న సుమారుగా 80 వేల నుంచి లక్ష రూపాయల విలువగల ఆయిల్ డబ్బాలు స్పేర్ పార్ట్స్ దగ్ధం కావడం జరిగిందని అన్నారు.షెడ్డులో మంటలు రావడంతో ఇరుపక్కల ఉన్న ఇరుగు పొరుగువారు షెడ్డు డోర్ తెరిచి మంటల ఆర్పడం జరిగిందని తెలిపారు.ఈ అంశంపై గ్రామ మున్సిపాలిటీ సిబ్బందికి సమాచారం ఇవ్వగా కమిషనర్ కు తెలియజేస్తామని సమాచారం ఇచ్చినట్టు తెలిపారు. సుమారుగా 80 నుంచి లక్ష రూపాయల వరకు నష్టపోవడం వల్ల తనపై ఆర్థిక భారం పడడంతో మున్సిపాలిటీ శాఖ అధికారులు తమ వంతుగా తనకు ఆర్థిక సాయం చేయాలని షాపు యజమాని కోరారు.

# తలసేమియా వ్యాధిగ్రస్థులకు సహకరించాలి





### మంత్రులు ఎమ్మెల్యే ను కలసిన బీజేఎంసీ, ఎసిఎఫ్ సభ్యులు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** తలసేమియా వ్యాధిపై ప్రజల్లో అవగాహన లేమితో ఈ వ్యాధి భారిన పడి ఎంతో మంది అవస్థలకు గురువుతున్నారని అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతో మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని బండ్లగూడ జాగీర్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు అన్నారు.ఈ సందర్భంగా మంగళవారం మంత్రులు,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క,ఆరోగ్య, వైద్య,కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా,స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,లను,కలసి తలసేమియా గురించి వివరించారు.మన దేశంలో ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్,నేషనల్ పోలీస్ అకాడమీ ఎదురుగా ఉన్న రాఘవేంద్ర కాలనిలోని సికెల్ సేల్ సొసైటీ లో ఎంతోమంది ఈ వ్యాధి గ్రస్థులు ఉన్నారని,వారికి సహకారం అందిస్తూ,తరచూ రక్త మార్పిడి చేస్తున్నారని గుర్తుచేశారు.అలాగే తాముకూడ రక్త దానం చేసి అండగా ఉంటున్నామని అన్నారు.కావున ఈ వ్యాధిపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తూ,సికెల్ సొసైటీ ని ఒకసారి సందర్శించి వారికి కావలసిన సహాయ సహకారాలను ప్రభుత్వం తరపున అందించాలని కోరడం జరిగిందన్నారు. మంత్రులు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని త్వరలోనే సికిల్ సెల్ సొసైటీని సందర్శిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. మంత్రులను, ఎమ్మెల్యేని కలసిన వారిలో ఏసీఎఫ్ అధ్యక్షుడు వినయ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నదీమ్, ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు ఉన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సామేలు



**అడ్డగూడూరు, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు అడ్డగూడూరు మండల కేంద్రంలోని మర్రిగడ్డలో ఉన్న 2 వ చౌక ధరల దుకాణం లో తెల్ల రేషన్ కార్డు గల కుటుంబలకు శాసనసభ్యులు మందుల సామేలు మంగళవారం సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు గల కుటుంబాలకు పౌష్టికమైన ఆహారాన్ని అందించాలనే సదుద్దేశంతో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషగిరిరావు, డి ఎస్ ఓ రోజా రాణి, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి, పిఎస్సిఎస్ వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య,మార్కెట్ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, సీనియర్ నాయకులు ఇటికాల చిరంజీవి, పాశం సత్యనారాయణ, బాలెంల సైదులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బొమ్మగాని అంజమ్మ లక్ష్మయ్య, డీలర్ల సంఘం అధ్యక్షులు గంగ, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేకల పవన్, పూలపల్లి రాజశేఖర్ రెడ్డి, బాలెంల సురేష్, మహేందర్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితుల త్యాగ ఫలితమే రాష్ట్రానికి పోలవరం



### సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

**వేలేరుపాడు, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** మండలం లో ని వేల కుటుంబాల త్యాగాల ఫలితంగానే రాష్ట్రానికి వెన్నుముక అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సాకారమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. మండలంలోని వేలేరుపాడు, సుద్ధగుంపు, జగన్నాధపురం, మల్లారం, భూదేవిపేట, రామవరం, ఇప్పలగుంపు తదితర గ్రామాల్లో శత జయంతి వేడుకల్లో భాగంగా సీపీఐ చేపట్టిన ప్రచార జాత రెండో రోజు మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న నిర్వాసితుల త్యాగాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి వారికి అన్ని విధాలా అండగా ఉండాలన్నారు. కుంటి సాకులు చూపించకుండా ఆధారాలున్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వాలు నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. ఆలస్యం చేయకుండా ముంపుకు గురవుతున్న గ్రామాలన్నిటిని పునరావస ప్రాంతాలకు తరలించాలన్నారు. అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ అనర్హులుగా పేర్కొన్న నిర్వాసితులకు ప్యాకేజీ అందించాలన్నారు. మిగులు భూములను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. పునరావాస ప్రాంతంలో నిర్వాసితుల జీవన విధానానికి ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు సీపీఐ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు ఎం డి మునిర్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వసంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, బాడిశ రాము, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.శివకుమార్, కురిమల వెంకటేశ్వర్లు, పిట్టావీరయ్య, తాటి దుర్గారావు, బంధం నాగేశ్వరావు, కంగాల గంగరాజు, భీమరాజు, సోడే ప్రసాద్, సోడే సత్తిబాబు, బంధం పెద్ద నాగేశ్వరావు, సోడే కన్నారావు, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాన్ని నడపడం చేతకాని కాంగ్రెస్



### భూముల అమ్మకాలను మొదలుపెట్టింది రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జ్ తోకల

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** ప్రభుత్వం నడపడం చేతకాక యూనివర్సిటీ భూములను అమ్ముకోవడం సిగ్గు చేటని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హెచ్.సి.యు,భూములను చదును చేయకుండ అడ్డుకుంటారని తోకల శ్రీనివాస్ రెడ్డిని ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ సియు భూములపై టీజీఐఐసి ఆధ్వర్యంలో అధికారులు పోలీసుల సమక్షంలో రాత్రింబవళ్ళు అడవిని చదను చేస్తున్నారని అరుదైన జంతువు వృక్ష సంపద కలిగిన అందమైన ప్రాంతాన్ని జెసిబి లు నలువైపులా చుట్టుముట్టి అడవిని నామరూపం లేకుండా చేస్తున్నాయని మండిపడ్డారు. అడవిని మైదానంగా మార్చి కార్పొరేట్ కంపెనీలకు వేలంలో కట్టబట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి అత్యుత్సాహం ఎందుకు ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వం నడపడానికి యూనివర్సిటీ భూమి అమ్ముకోవడం ఇంతకన్నా దరిద్రమైన పరిపాలన ఏంటని ప్రశ్నించారు.ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి, హెచ్.సి.యు భూముల అమ్మకాన్ని అడ్డుకుంటామని అన్నారు.

## పీర్జాదిగూడలో సన్న బియ్యం పంపిణీ చేసిన తుంగతుర్తి



**మేడిపల్లి, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని సబ్బంద వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ నెరవేరుస్తుందని, ప్రతిపక్షాలు ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేయడం వారు 10 ఏళ్లలో చేసింది ఏమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత నాయక్, కాంగ్రెస్ నాయకులు వంగూరి పరమేష్, కొల్తూరి సాయి, ఉమేష్ రెడ్డి, జోగు సోమయ్య, మహేశ్వరప్ప, సాయి,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చొరవతో సన్న బియ్యం పంపిణీ



**బోడుప్పల్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీకార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కుర్రి శివశంకర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమం నేటి నుండి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు శ్రీ రంగ బ్రహ్మన్న గౌడ్, రాష్ట్ర యువజన నాయకులు కొత్త ప్రశాంత్ గౌడ్, మేడ్చల్ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుర్రి మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల యాదగిరి, ఉమేష్, కట్ట జగన్ పాల్గొన్నారు.

## మేడ్చల్ లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



**మేడ్చల్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్నబియ్యం ఇవ్వాలనే ఉద్దేశంతో రేషన్ షాపుల ద్వారా ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందించే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. దీనిలో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ కిష్టాపూర్ లో మంగళవారం సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల ప్రభుత్వమని, పేదల కోసమే సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన అందుకు నిదర్శనం అని కొనియాడారు. పేదల కోసం చేపట్టిన ఈ పథకం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొంట యాదయ్య, సంతోష్ గౌడ్, రేషన్ డీలర్ సిహెచ్. మహేష్, గ్రామ ప్రజలు బాల నరసింహ, నరేందర్, బాలయ్య, నరసింహ, బుజ్జి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## పంపింగ్ పథకం ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### ఎమ్మెల్యే బలరామకృష్ణ



**కోరుకొండ, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** వెంకటనగరం పంపింగ్ పథకం పటిష్టకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బాలరామకృష్ణ ఆదేశించారు. నిర్వహణ సరిగ్గా లేక ఈ పథకం కింద ఆయకట్టు కు సాగు నీరు సమర్థవంతం గా వినియోగించుకోవడం లేదని, ఓ అండ్ ఎం ప్రతిపాదనలు సిద్ధం చేస్తే ప్రభుత్వ దృష్టి కి తీసుకుని వెళ్ళి నిధులు మంజూరు చేయిస్తామని వివరించారు. ఈ సమావేశంలో పంపింగ్ స్కీం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎ.ఇ.పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలు కల్పించకుండా.. ఛాందస వాదాన్ని నూరి పోస్తున్న ప్రభుత్వాలు

- యువతను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర




**వలిగొండ, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా మత ఛాందస విధానాలను నూరి పోయడం దుర్మార్గమైన చర్య అని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు.ఏఐవైఎఫ్ వలిగొండ మండల 4వ మహాసభలో మారోజు నర్సింహా చారి అధ్యక్షతన జరిగింది.ఏఐవైఎఫ్ జెండాను ధర్మేంద్ర ఎగురవేసి, మహాసభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ పాలకులు స్వార్థ నీచ రాజకీయాలకు తెరలేపారని వారు ధ్వజమెత్తారు.ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదని కానీ ఆ బాధ్యతను మర్చి వికృత మత ఛాందస పోకడలను అనుసరిస్తూ ప్రజల మధ్య విభజన సృష్టించి అశాంతిని నెలకొల్పాలని చూస్తున్నారని, ఈ చర్యలను యువత తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. విద్య, ఉపాది హక్కులు పొందడం మన హక్కు అని వారు అన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం 10 కోట్ల ఉద్యోగాలు ఆవిరై పోతున్నా యని, కానీ కేవలం ప్రతి సంవత్సరం 10 లక్షల ఉద్యోగాలు మాత్రమే పుట్టుకొస్తున్నాయని భారతదేశ సెంటర్ ఫర్ ఎంప్లాయిమెంట్ మానిటరింగ్ సంస్థ గణాంకాలు ప్రకటించాయని వారు అన్నారు. దీనివలన దేశంలో ఆర్థిక సమతుల్యత దెబ్బతింటుందని, పాలకులు ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయడమే ప్రధాన కారణమని వారు అన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ వేయడమే ప్రధాన కారణం అని వారు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ ఏఐవైఎఫ్ విద్య ,వైద్యం,ఉపాధి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని వారు అన్నారు. వలిగొండ మండలం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, మూసీనదిని ప్రక్షాళన చేయాలని, పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు,ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల వైద్య సేవలు అందించాలని, పరిశ్రమలలో రిజర్వేషన్లు అమలు చేయాలనే డిమాండ్ల సాధన కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, పేరబోయిన మహేందర్ లు సంయుక్తంగా మాట్లాడుతూ పాలకుల యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, సీపీఐ వలిగొండ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగందుల అంజయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సలిగంజి వీర స్వామి,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయి కుమార్, నేతలు మేడి దేవేందర్, బాలగోని రాజు, కందుకూరి వినయ్, గుండెగోని నాగరాజు, సలిగంజి కృష్ణ కుమార్, ప్రదీప్, బొడిగ సుదర్శన్, నార్కెట్పల్లి మత్స్యగిరి, కట్ల యాదగిరితో పాటు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున యువజనులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం

### సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవంలో తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్న బియ్యం పథకం మంగళవారం నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్దతండా,ఖమ్మం రూరల్ మండలం తీర్థాల, నేలకొండపల్లి మండలం మంగాపురం తండా గ్రామాల్లో జరిగిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేదవాడు తృప్తిగా భోజనం చేయాలనే సదుద్దేశ్యంతో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఫిజిక్స్ ఒలంపియాడ్ లో ధనుష్ రెడ్డికి ప్రథమ బహుమతి



**అడ్డగూడూరు, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** హైదరాబాదులోని రవీంద్రభారతిలో గత నెలలో జరిగిన శ్రీనివాస రామానుజన్ వారి ఫౌండేషన్ ఫిజిక్స్ ఒలంపియాడ్ లో 5వ తరగతిలో నల్గొండ జిల్లా ప్రారంభ బహుమతి వచ్చినట్లు ధనుష్ రెడ్డి మంగళవారం విలేకరులకు తెలిపారు.బైరెడ్డి ధనుష్ రెడ్డి నల్గొండ జిల్లా కేంద్రంలోని అరవిందో పబ్లిక్ స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. ధనుష్ రెడ్డి కి ప్రథమ బహుమతి రావడంతో ఆయన తల్లిదండ్రులు నర్సిరెడ్డి ,శిరీష గ్రామస్తులు అభినందించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గూడెపు పాండు దాసరి బాలరాజు, పూలపల్లి సోమిరెడ్డి, బాలెంల దుర్గయ్య, గజ్జెల్లి రవి, బైరెడ్డి సందీప్ రెడ్డి, ఆసర్ల లక్ష్మయ్య , స్వామి ,పూలపల్లి రాజశేఖర్ రెడ్డి, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

### కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్



**షాద్ నగర్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కార్పొరేట్లకు అప్పజెప్పడానికి పథకాన్ని రూపొందించారని, అందులో భాగంగానే వర్సిటీలో ఘోరమైన నిరంకుశ, నిర్బంధ అక్రమ పాలన కొనసాగుతోందని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు. యూనివర్సిటీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు మొదటి పండగ ఉగాది రోజు దొంగల్లా బుల్డోజర్లను పెట్టి పర్యావరణాన్ని ధ్వంసం చేస్తూ ఆ భూములను ప్రభుత్వమే కబ్జాకు ప్రయత్నిస్తే అడ్డుకున్న విద్యార్థులను విచక్షణా రహితంగా కొట్టి, ఆడపిల్లలని కుడా చూడకుండా ఈడ్చుకుంటూ తీసుకెళ్లటం దారుణం అని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. ప్రభుత్వం మొండిగా వాదిస్తూ, కావాలనే ఇలాంటి నిర్బంధ ఖాండను కొనసాగిస్తూ భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే విధంగా ప్రవర్తిస్తుందని విమర్శించారు. ఇకనైనా రేవంత్ రెడ్డి పునరాలోచించాలని, నిర్బంధాలకు స్వస్తి పలకాలని, ఆ భూమిని యూనివర్సిటీకి అప్పగించాలని డిమాండ్ చేశారు.

## శామీర్ పేటలో బిజెపి నేతల ముందస్తు అరెస్టు



**శామీర్ పేట, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో హెచ్ సి యు భూముల పర్యవేక్షణ సందర్భంగా ముందస్తుగా ఉమ్మడి శామీర్ పేట మండల బిజెప నాయకులను అక్రమ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. అందులో భాగంగా మంగళవారం ఉమ్మడి శామీర్ పేట మండల మాజీ వైస్ ఎంపీపీ బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు వంగరి హృదయ కుమార్, శామీర్ పేట మండల పార్టీ అధ్యక్షులు కొరివి కృష్ణ ముదిరాజ్, తూముకుంట మున్సిపాలిటీ అధ్యక్షులు పట్నం నర్సింహారెడ్డి, ఎంసీ పల్లి మండలం ప్రధాన కార్యదర్శి తప్పెట్ల నరేందర్ గౌడ్, శామీర్ పేట మండల మాజీ ప్రధాన కార్యదర్శి కీసరి నర్సింగ్ రావు, శ్రీకాంత్ రెడ్డి, యువ మోర్చా మాజీ ప్రెసిడెంట్ శరత్ కుమార్, భారతీయ జనతా పార్టీ నాయకులు వెంకటేష్ నాయక్, లెగిసెట్టి అరుణ్, శ్రీపాల్, శ్రీకాంత్ తదితరులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ఏఐ ఆధారిత చికిత్స ప్రారంభించిన కేర్ ఆసుపత్రి

**హైదరాబాద్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** ఆరోగ్య సంరక్షణలో ప్రముఖ సంస్థ అయిన కేర్ హాస్పిటల్స్ జోగో హెల్త్‌తో కలిసి, కృత్రిమ మేధస్సు(ఏఐ) ఆధారిత నాన్-ఇన్వేసివ్ చికిత్సను బంజారా హిల్స్ కేర్ హాస్పిటల్స్ లో ప్రారంభించినట్లు కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డా.నిఖిల్ మాథూర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ వినూత్న చికిత్సా విధానం ప్రత్యేకంగా న్యూరో, యూరో, గ్యాస్ట్రో సంబంధిత సమస్యల కోసం రూపొందించినట్లు చెప్పారు. అమెరికాలో అభివృద్ధి చేయబడిన జోగో హెల్త్ సాంకేతికత, ప్రత్యేకమైన వేరబుల్ ఎలక్ట్రో మయోగ్రాఫీ(ఈఎంజీ) సెన్సార్లు, కృత్రిమ మేధస్సు, తక్షణ బయోఫీడ్‌బ్యాక్ ద్వారా నరాల పనితీరును మెరుగుపరిచేలా రూపొందించ బడిందన్నారు. హార్వర్డ్ మెడికల్ స్కూల్, మయో క్లినిక్‌తో పరిశోధనల ద్వారా పరీక్షించబడిన ఈ సాంకేతికత ఇప్పటికే అమెరికా, కెనడా, ఆసియాలోని ప్రముఖ ఆసుపత్రుల్లో ఉపయోగంలో ఉందన్నారు. కేర్ హాస్పిటల్స్ జోనల్ సీఓఓ బిజు నాయర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నూతన వైద్య సాంకేతికతలను రోగులకు అందించేందుకు కృషి చేస్తున్నాం అన్నారు. జోగో హెల్త్ సహ వ్యవస్థాపకులు, ప్రెసిడెంట్ శివ నటరాజ్ మాట్లాడుతూ సాంకేతికత ద్వారా రోగుల రికవరీ వేగంగా జరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డా.ఆకాశ్ చౌధరి(క్లినికల్ డైరెక్టర్,




సీనియర్ కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజీ), డా.ఊమేశ్ టీ(క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజీ), డా.పి.వంశీ కృష్ణ(సీనియర్ కన్సల్టెంట్, హెచ్ఓడీ యూరోలాజీ), వారి బృందం, విభాగాధిపతులు, సీనియర్ డాక్టర్లు, జోగో హెల్త్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా పీ వి కుమార్తె జన్మదిన వేడుకలు

**కరీంనగర్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** కోహెడ మండలం లోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు కుమార్తె ఎమ్మెల్సీ సురభి వాణిదేవీ 76వ, పుట్టినరోజు వేడుకలు బీ.ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, కాంటస్టేడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ప్రయివేట్ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణి చేశారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ దేశానికి దిశా నిర్దేశం చేసిన గొప్ప మహనీయుడు ,బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు ప్రధాని మంత్రిగా ఉన్న సమయంలో వారివెంట



43దేశాల్లో పర్యటించడం చాలా గొప్ప విషయం అని ,గత ముప్పై సంవత్సరాలుగా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు (తన విద్యాసంస్థల ద్వారా) ఉచితంగా నాణ్యమైన విద్యను అందించి ఎంతో మంది ని ప్రయోజకులను చేసిన మహోన్నత మైన వ్యక్తి సురభి వాణి దేవి అని వారి చేసిన కృషికి ఎన్నో జాతీయ ,అంతర్జాతీయ అవార్డు అందుకోవడం జరిగింది. అదేవిధంగా భారత దేశానికి ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ఆర్థిక అభివృద్ధికి బీజం వేసిన పి వి చేసిన సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్సీ గా సురభి వాణిదేవీ కి అవకాశం కల్పించడం ,గత ఏడాది పీవీ నరసింహారావు కి భారత అత్యున్నత పురస్కారం భారత రత్న అవార్డు రావడం తెలంగాణ రాష్ట్ర చిరకాల ఆకాంక్ష నెరవేరిందని రాజు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పి టి సి సభ్యులు పొన్నాల లక్ష్మయ్య, ప్రముఖ వ్యాపార వేత్త పెరియాల సుధాకర్ రావు, గ్రంథ పాలకులు చిట్యాల బాలరాజు,పీవీ నరసింహారావు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రతిష్టను పెంచనున్న సన్న బియ్యం పథకం



- అవినీతి, అక్రమాలకు తావులేకుండా పథకం కొనసాగించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

**కొత్తగూడెం, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో సన్న బియ్యం పంపిణి పథకం కీలకంగా మారనుందని, పేద కుటుంబాల ఆకలితీర్చే ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సాహసమేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని 28వ వార్డు రామాటాకీస్ ఏరియా, చుంచుపల్లి మండలంలోని రాంనగర్, సుజాతనగర్లో రేషన్ షాపుల్లో సన్నబియ్యం పథకాన్ని కూనంనేని ప్రారంభించి మాట్లాడారు. గత పాలకుల సన్న బియ్యం పథకం అమలు ప్రకటనకు పరిమితమైందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు ఈ పథకం ఆదర్శమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి, పోషకాహార భద్రతకు ఈ పథకం దోహదపడుతుందని, ఈ పంపిణీ కార్యక్రమాన్ని పేదవర్గాల సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాను. పథకాన్ని ఎలాంటి అవినీతి, అక్రమాలకూ తావులేకుండా పకడ్బందీగా కొనసాగించాలని, సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. పేదల బియ్యం పక్కదారి పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ నాగసీతారాములు, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి రుక్మిణీదేవి, సివిల్ సప్లైస్ డిఏం త్రినాధ్, సీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, శిరీష, డిటి మహేష్, స్థానికులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, భాగం మహేశ్వర్ రావు, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, నేరెళ్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, సుధాకర్, దుర్గ, యాలాద్రి, యాకుబ్, యాసిన్, వేణు, రామారావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ రామ నవమి వేడుకలకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని శ్రీ రామాలయం నిర్మల్ నగర్ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.
*-ఉప్పల్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):*

## ఏప్రిల్ 3న దొడ్డి కొమరయ్య జయంతి



**వరంగల్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేద్దామని వరంగల్ కురుమ పెళ్లి పందిరి కన్వీనర్ అన్న రాజు కురుమ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తొలి అమర వీరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నారు. వరంగల్ హనుమకొండ జిల్లాలోని, మండలాల్లోని, గ్రామంలలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వరంగల్ కురుమ పెళ్లి పందిరి కన్వీనర్ అన్న రాజు పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య భూమి కోసం, భుక్తి కోసం, ప్రజాస్వామ్య విముక్తి కోసం తన ప్రాణాలను అర్పించిన ధీరుడు దొడ్డి కొమురయ్య అన్నారు. 20 ఏళ్ల యువకుడిగా ఉన్నప్పుడే భూస్వామ్య వ్యతిరేక పోరాటంలో ముందుండి పోరాడి, తెలంగాణ రైతాంగ సాయద పోరాటానికి తొలి అమర వీరుడిగా నిలిచారన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో చిర స్థాయిగా నిలుస్తుందన్నారు.

## అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ రావు



**మధిర, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు విక్రయించడాన్ని నిరసించిన విద్యార్థులు, విద్యార్థి సంఘం నాయకులపై పోలీసుల నిర్బంధాన్ని, హెచ్సీయూ భూముల విక్రయం నిలిపేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం యూనివర్సిటీ ఎదుట సిపిఎం ధర్నాకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు.మంగళవారం మండల పరిధి తోర్లపాడు గ్రామానికి చెందిన డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ రావుని పోలీసుల అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ,ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఏడో గ్యారంటీగా ప్రకటించిన సీఎం ఇలా వ్యవహరించడం సరికాదన్నారు. యూనివర్సిటీ భూముల వేలం నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# అర్ధరాత్రి వరకు మద్యం షాపులు, అధిక ధరలు

- మద్యం లూజ్ అమ్మకాలతో ఇష్టా రాజ్యంగా సంపాదన
- కూటమి నేతలకు నిబంధనలు వర్తించవా
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మహిళలు



**రాజానగరం, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** గోకవరం కోరుకొండ మండల కేంద్రంలో అధికంగా మద్యం ధరలు విక్రయాలు చేస్తూ మందు బాబులను అడ్డంగా దోచుకుంటున్నారు. ఏమాత్రం ప్రభుత్వా నిబంధనలు పాటించడం లేదు కదా,అధిక ధరలకు మద్యం అమ్మకాలు చేస్తూ, మందుబాబులకు తీరని ద్రోహం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాత్రి 10 గంటల వరకు మద్యం దుకాణాలకు అనుమతులు ఇచ్చిన, మద్యం దుకాణం యజమానులు మాత్రం సిండికేట్ల అయిపోయి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. గోకవరం కోరుకొండలో పలుచోట్ల మద్యం దారులు లూజు అమ్మడమే కాకుండా మందుబాబులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఎంత బహి రంగంగా ప్రభుత్వ అనుమతులను ధిక్కరించి అమ్మకాలు జరుపుతున్నా రంటే అధికారులకు భారీగానే ముడుపులు ముట్టాయని, మందుబాబులు బాహాటంగా మాట్లాడు కుంటున్నారు. ఎందుకు నిబంధనలను కాలరాస్తున్నారో, ఎవరికి తెలియడం లేదు. కూటమి ప్రభుత్వంలో మద్యం ధరలు తగ్గాయని ఆనందపడ్డ మందు ప్రియులకు నిరాశే ఎదురైందట. నెలల కాలం గడిచిన మద్యం ధరలు ఎందుకు తగ్గడం లేదని మందు బాబులు దుకాణదారులకు ప్రశ్నిస్తే, మాకేం తెలుసు అని జవాబు ఇస్తున్నారట. ఇదే పరిస్థితి కొనసాగితే ఆందోళన చేపడుతామని కొంతమంది మందుబాబులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక ఎక్కడ ఎటువంటి అనుమతులు లేక పోయినా మద్యం దుకాణాల వద్ద బహిరంగంగానే బార్లు నిర్వహిస్తున్నారు.



## చెరువుల సుందరీ కరణను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి, ఏప్రిల్ 1(నిఘా న్యూస్):** మునిసిపాలిటీల పరిధిలోని చెరువుల సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ మౌర్యతో కలిసి చెరువుల సుందరీకరణ పనులుపై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనీ, ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధి లోని చెరువుల ఆక్రమణ, సప్లై చానల్స్ పురోగతి పక్కగా సరిచూసుకొని సుందరీకరణ అభివృద్ధి పనులను ప్రణాలిక బద్ధంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలు సరదాగ కాసేపు గడిపేందుకు చెరువు దగ్గరకి వస్తారని వారికి ఆహ్లాదపరిచేలా అవసరమైన వసతులు, చెరువులు వద్ద కట్ట విస్తరణ గ్రీనరీ, లైటింగ్, బెంచీలు పూల మొక్కలు ఏర్పాటు చేసి పచ్చగా ఉండేలా సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. ట్యాంకుల వద్ద సప్లై చానల్స్ కూడా పున రుద్ధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, కాళహస్తి రివెన్యూ అధికారులు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఈ ఈ వెంకటేశ్వర ప్రసాద్, ఎస్ ఈ శారద, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగరాజు, ఏడి సర్వేయర్ అరుణ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ, శ్యామ్ సుందర్, తుడ ఎస్ ఈ కృష్ణారెడ్డి, తాసిల్దారులు భాగ్యలక్ష్మి, రామంజనేయులు పాల్గొన్నారు.

## హెచ్సీయూ వద్ద సిపిఎం నేతలపై లాఠీ ఛార్జ్

### పోలీసులను వెంటనే బయటకు పంపించాలని, వేలాన్ని ఆపాలని డిమాండ్





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** విద్యార్థులపై పోలీసుల ఉక్కుపాదానికి వ్యతిరేకంగా, పోలీసు రిమాండులో ఉన్న విద్యార్థులను విడిచిపెట్టి, భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ హెచ్ సీ యూ ముందు ధర్నాకు పిలుపునిచ్చిన సీపీఐ( ఎం) నాయకులపై పోలీసులు అతి దారుణంగా ఈడ్చుకెళ్లి అరెస్టు చేయడమే లాఠీ ఛార్జీ చేశారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడమే కాకుండా, ప్రశ్నించినవారికి, మద్దతు పలికిన వారికి సైతం దాడులు తప్పడం లేదు. రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం పేరుతో నిజంగానే ఒక అప్రకటిత ఎమర్జెన్సీని తెలంగాణ రాష్ట్రంలో విధించి నిరసన చేసే వారందరిపైన ఉక్కుపాదం మోపుతున్నారు. నిన్న హెచ్ సీ యూ రిజిస్ట్రార్ సర్వే జరగలేదంటూ చేసిన ప్రకటనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రాష్ట్ర ప్రభుత్వం అన్ని వైపుల నిరసనలను అణిచివేసే ప్రయత్నం చేస్తున్నది. మరో వైపు స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో 1500 పైగా విద్యార్థులు యూనివర్సిటీని స్తంభింప చేశారు. పోలీసులను క్యాంపస్ నుంచి వెంటనే పంపించి వేయాలని, భూములను యూనివర్సిటీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాలని , రిమాండ్ లో విద్యార్తులను విడిచి పెట్టాలన్న డిమాండ్ తో క్యాంపస్ అట్టుడికి పోతోంది.

## పదవ తరగతి విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్సు

### ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు



**బెల్లంకొండ, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** ఇంటర్మీడియట్ కమీషనర్ ఆదేశానుసారం బెల్లంకొండ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఈ నెల ఏప్రిల్ 1వ తేది నుండి 23వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి సాయింత్రం 5గంటల వరకు తరగతులు నిర్వహిస్తారని, 10 వ తరగతి పరీక్షలు వ్రాసిన విద్యార్థులకు ఇంగ్లీష్, మాదమేటిక్స్ (గణితం) బ్రిడ్జ్ కోర్స్‌లు నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మంగళవారం ప్రిన్సిపాల్ బత్తుల ఉమాదేవి తెలిపారు.

## రంగస్థల కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

### నాటక సమాజ సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు తడక మల్ల



**ములుగు, ఏప్రిల్ 1( నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ కేంద్రంగా 33 జిల్లాల రంగస్థల కళాకారుల సన్మాన కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు చిలపాక సదానందం అధ్యక్షతన ఘనంగా జరిగింది. కాగా ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు తడకమల్ల రామచంద్రరావు, ఆకుల సదానందం, ప్రధాన కార్యదర్శి సాదు శ్యాంప్రసాద్ కార్యక్రమానికి హాజరై రాష్ట్రంలోని అన్ని జిల్లాల రంగస్థల, నాటక కళాకారులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో కలలను అభివృద్ధి పరచాలని, ప్రతి జిల్లా నుండి కార్యక్రమాలు జరపాలని, ఇట్టి కార్యక్రమాలకు జరిపే కళాకారులకు ప్రభుత్వం పెన్షన్స్ ఇవ్వాలని,సారధి కళాకారులలో రంగస్థలం కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అంతేకాకుండా ఇందిరమ్మ గృహ నిర్మాణాలు చేపట్టి కళాకారులకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు దీనితోపాటు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన సంక్షేమ కార్యక్రమాలలో రంగస్థల కళాకారులకు ప్రదర్శనలు చేసే అవకాశం కల్పించాలని ఇట్టి విషయాలను లేఖ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అందించడం జరిగిందని దీనితో ఆయన రంగస్థలం కళాకారులకు తగు సముచిత న్యాయం చేస్తానని తెలిపారని పేర్కొన్నారు. కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు సదానందం తెలిపారు. అనంతరం ములుగు జిల్లా రంగస్థల కళాకారుడు (ఘంటసాల పాటల) ఆలాపకుడు డా.పోరిక శ్యామల్ నాయక్, బూసి కొండ రవీందర్, కళారంగ వ్యవస్థాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గూడూరు బాలాజీ, వరంగల్ సదానంద చారి, శర్మతోపాటు కళాకారులు పాల్గొన్నారు.

## నేడు కాంగ్రెస్... ఛలో ఉప్పల్ స్టేడియం

- బ్లాక్‌లో టిక్కెట్ల అమ్మకాలకు నిరసన
- హెచ్‌సిఏ అధ్యక్షుడి దిష్టిబొమ్మ దహనం
- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్ పిలుపు



**ఉప్పల్, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** ఐపీఎల్ టికెట్స్ అమ్మకాల్లో భారీ అక్రమాలు జరుగుతున్నాయని ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆరోపించారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మోహన్ రావు వైఖరిని నిరసిస్తూ బుధవారం ఉదయం ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వద్ద ఆయన దిష్టిబొమ్మ బొమ్మ దహనం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ టికెట్స్ ను బ్లాక్ మార్కెట్ లో అమ్ముకుంటున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్షర స్కూల్ యాజమాన్యం టికెట్స్ ను అక్రమంగా అమ్మకాలు చేస్తుందని, క్రికెట్ అభిమానులను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ తీవ్ర నిరాశలకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. బుధవారం స్టేడియం వద్ద హెచ్ సి ఏ అధ్యక్షులు జగన్మోహన్ రావ్ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఛలో ఉప్పల్ స్టేడియం పిలుపునిచ్చారు.

## కృష్ణానదిలో మత్స్య సంపద స్థానికులకే చెందాలి

- కృష్ణానదిలో నిషేదిత అలివి వలలు వేసే వారిపై చర్యలు
- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** కృష్ణానదిలో మత్స్య సంపదపై స్థానిక మత్స్య కారులకే పూర్తి హక్కు ఉందని, నిషేదిత అలివి వలలతో కృష్ణా నదిలో స్థానికేతరులు గాలం వేయడం నేరమని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృష్ణానది ఒడ్డున దళారులు తిష్ఠవేయడాన్ని, మత్స్య సంపదను కొల్లగొట్టడాన్ని తాము అంగీకరించేది లేదన్నారు. నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుందని,ఈ ఏడాది కృష్ణానదిలో స్థానిక మత్స్యకారుల సంఘాలతో, జిల్లా మత్స్య శాఖ అధికారులతో కలిసి రెండు లక్షల చేప పిల్లలను తాను స్వయంగా నదిలో వదిలానని, ఆ చేప పిల్లలు పెద్ద సైజ్ గా తయారు అయ్యి, వాటిని పట్టుకొని స్థానిక మత్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశ్యంతో నదిలో రెండు లక్షలు చేపపిల్లలు ఇటీవలే వదిలాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. నదిలో అవి పెరిగిన తర్వాత స్థానిక మత్స్యకారులు పట్టు కోవడానికి అనుమతి ఉందని, ఇందుకు కృష్ణానది పరివాహక ప్రాంతంలో 1,200 మంది స్థానిక జాలర్లకు మత్స్య పరిశ్రమ శాఖ ద్వారా లైసెన్సులు కూడా ఇవ్వడం జరిగిందని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు. నందికొట్కూరు మండలం జంగంపాడు, బిజి నవేముల, పగిడ్యాల మండలంలోని నెహ్రూనగర్, ముచ్చుమర్రి, కొత్తపల్లి మండలంలో జానాల గూడెం, బలపాలతిప్ప, సంగమేశ్వరం ప్రాంతాల్లో విశాఖ జాలర్లు గుడారాలు వేసుకున్నారన్న సమాచారం ఉందని, వారు అలివి వలలతో నదిలో చేపలు వేటాడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారని, వెంటనే నంద్యాల జిల్లా మత్స్య శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో దాడులు చేసి నదిలో అలివి వలలు వేసే స్థానికేతరులపై చర్యలు తీసుకోవాలని, స్థానిక మత్స్యకారులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## శ్రీకాళహస్తిలో బెల్ట్ షాపుల జోరు



**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 1 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో యదేచ్ఛగా నడుపుతున్న బెల్టు షాపులను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ నేతలు ఎక్సైజ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. పవిత్రమైన పుణ్యక్షేత్రంలో కల్తీ మద్యం పేద కుటుంబాల ప్రాణాలు హరిస్తుందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఇటువంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించి కేసులు నమోదు చేయాలని వారు కోరారు. అక్రమార్జన కోసం ప్రభుత్వ లైసెన్సుల షాపుల యాజమాన్యం వారు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారని, అటువంటి వారి లైసెన్స్ లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎక్సైజ్ సీఐకు ఫిర్యాదు చేసిన వారిలో సిపిఐ నాయకులు జరిమాల గురవయ్య తదితరులు ఉన్నారు.

## వైసీపీలో మేము... మా సమస్యలే పరిష్కరించు కోలేక పోయాం

- మమ్మల్ని ఎవరు బెదిరించలేదు డబ్బులు ఆశ చూపలేదు
- బిజెపిలోకి వచ్చిన తర్వాతే మాకు ఎంపీటీసీలుగా గుర్తింపు వచ్చింది



**బిక్కవోలు ఏప్రిల్ 1 (నిఘా న్యూస్)** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు తేతలు సుమ, బిజెపి ఎంపీటీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిక్కవోలు ఎంపీపీ కార్యాలయంలో ఎంపీటీసీలు కొర్ల చక్కెర రావు, జంపా వెంకటలక్ష్మి, గొర్రెల భాగ్యలక్ష్మి, తొండపు శాంతి శ్రీలక్ష్మి, సువర్ణ లత, చిన్నం వీర రాఘవరెడ్డితో కలిసి బిక్కవోలు ఎంపీపీ తేతలి సుమ మీడియాతో మాట్లాడుతూ వైసీపీ లో ఉండగా మాకు ఎటువంటి గుర్తింపు లేకుండా పోయిందని అందుకే బిజెపిలో చేరామని మేము డబ్బులకు అమ్ముడుపోయామని కొందరిని బెదిరించి బిజెపిలో చేర్చుకున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని తామే ఇష్టపూర్వకంగా బిజెపిలో చేరినట్లు తెలియచేసారు. ఎంపీటీసీ చిన్నం వీరరాఘవరెడ్డి మాట్లాడుతూ ఎంపీటీసీగా ఎన్నికై మూడున్నర సంవత్సరాలు అయిందని, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాతే ఎంపీటీసీగా తనకు ఓ గుర్తింపు లభించిం దన్నారు. వైసీపీ పాలనలో తనకు ఎలాంటి గుర్తింపు ఉండేది కాదన్నారు. గత ప్రభుత్వ కాలంలో కనీసం ఎమ్మెల్యేని కలిసేందుకు కూడా వీలు అయ్యేది కాదన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ఎంపీటీసీగా ఎన్నికైతే మా సమస్యలను కూడా మేము పరిష్కరించు కోలేక పోయే వాళ్ళమని వాపోయారు. మేము ఎవరు ఎటువంటి ప్రలోభాలకు లొంగలేదని ఇష్ట పూర్వకంగానే బిజెపిలో చేరామని ఆయన తెలిపారు. ఎంపీటీసీ తొండపు శాంతి శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎంపీటీసీగా గెలిచిన నాటినుండి ఇప్పటివరకు తమ పదవికి న్యాయం చేయలేదని, పార్టీ మారితే తమకు తగిన గుర్తింపు వస్తుందని, ప్రజా సమస్యలను పరిష్కరించవచ్చు అనే ఆలోచనతోనే పార్టీ మారినట్లు ఆమె చెప్పారు. ఎంపీటీసీ గొర్రెల భాగ్యలక్ష్మి,మరో ఎంపీటీసీ జంపా వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఎంపీటీసీ లందరూ పూర్వపు ఎంపీపీ జ్యోతిర్మయి శేషు కుమారికి మద్దతుగా నిలిచామని అయితే ఆమె మధ్యలోనే విడిచి పెట్టేసా రన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఆమె రాజీనామా చేసి వెళ్లిపోయి ఎంపిటిసి లందరూ ఏమయ్యారనే ఆలోచన కూడా చేయలేదని దీంతోనే తానుపార్టీ మారినట్లు తెలిపారు.ఎంపీటీసీ కొర్ల చక్ర రావు మాట్లాడుతూ పూర్వం తెలుగుదేశం పార్టీలోనే ఉండేవాడిని, అనంతరం వైసీపీలో చేరి ఎంపీటీసీగా గెలుపొందానన్నారు. అయితే తనకు ఎంపీటీసీగా వైసీపీలో విలువ లేక పోవడంతోనే పార్టీ మారినట్లు చెప్పారు.

## చిన్నారి హత్య కేసులో మేన మామకు ఉరిశిక్ష



**చోడవరం, ఏప్రిల్ 1(నిఘా న్యూస్):** దేవరపల్లి గ్రామానికి చెందిన వేపాడ దివ్య అనే ఆరేళ్ల చిన్నారిని ఆమె మేనమామ సుబ్బాచారి గుణశేఖర్ 2015 డిసెంబర్ 23న హత్య చేశాడు. ఈ కేసుని ఏపీపీ వుగ్గిన వెంకట్రావు సోదించి ఆధారాలతో నిరూపించడంతో తీర్పు వెలువడింది. ప్రాసిక్యూషన్ వారి వాదనలతో ఏకీభవించిన తొమ్మిదవ అదనపు జిల్లా సెక్షన్ జడ్జి రత్నకుమార్ ముద్దాయికి ఉరిశిక్ష విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించారు.ఇది చోడవరం కోర్టు చరిత్రలోనే సంచలనంగా మారింది.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com